నందిగం సురేష్, అనుచరుల నుంచి ప్రాణహాని

ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు


బాధితుడు ఎస్‌కె రెహమాన్

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: బాపట్ల మాజీ ఎంపీ నందిగం సురేష్, ఆయన అనుచరుల బారి నుంచి ప్రాణహాని ఉందని గుంటూరు లాలాపేటకు చెందిన ఎస్‌కే రెహమాన్ సోమవారం ఎస్పీ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేశారు. స్పందించిన అధికారులు విచారించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రెహమాన్ విలేకర్లతో మాట్లాడారు. 'గత వైకాపా ప్రభుత్వంలో అప్పటి ఎంపీ నందిగం సురేష్ గన్‌మెన్ అలీఖాన్ ద్వారా ఆళిక్ సన్నీ పరిచయమయ్యారు. సురేష్ ఇసుక రీచ్‌లు ఇప్పించిందని, వ్యాపారం కోసం రూ.25 లక్షలు అడిగితే అప్పుగా ఇచ్చా. డబ్బులు తిరిగి ఇవ్వకుండా బెదిరిస్తున్నారు. తన అనుచరులను తీసుకువచ్చి చంపేస్తామంటూ నా సోదరుడు నౌషాద్ ఆత్మహత్యాయత్నం కూడా చేశాడు. సురేష్ తనను పిలిచి ఆ డబ్బులు అడిగితే చంపుతానని బెదిరించారని తెలిపారు.

రాజధానిలో రూ.కోట్ల ఆస్తులు తీసుకొని గెంటేశారు

ఆరుగురు సంతానం.. అన్నంపెట్టే వాళ్లే లేరు


సత్యనారాయణ

నెహ్రూనగర్ (గుంటూరు), న్యూస్‌టుడే: రాజధాని ప్రాంతంలో రూ.కోట్ల విలువ చేసే ఆస్తుల తీసుకొని కుమారులు గెంటేశారని తాడేపల్లి మండలం పెనుమాకకు చెందిన సత్యనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయం చేయాలని సోమవారం ప్రజాసమస్యల పరిష్కార వేదికలో ఎస్పీ సతీష్‌కుమార్‌కు వేడుకున్నారు. విచారించి చర్యలు తీసుకోవాలని ఎస్పీ ఆదేశించారు. సత్యనారాయణ విలేకరులతో మాట్లాడారు. 'నాకు ఇద్దరు మగపిల్లలు, నలుగురు ఆడపిల్లలు. అందరికీ వివాహాలు చేశా. భార్య సుబ్బమ్మ 2013లో మరణించింది. రాజధాని ప్రాంతంలో రెండు సెంట్ల స్థలంలో హోటల్, పెనుమాకలో మరో రెండు సెంట్ల స్థలంలో ఇల్లు ఉన్నాయి. ఇల్లు, ఆస్తిపత్రాలను మగపిల్లలు తీసుకొని నన్ను గెంటేశారు. ఆరోగ్యం బాగోలేక పని చేయలేకపోతున్నా. గుంటూరు స్టేషన్‌ రెండు నెలలుగా గుడిలో పెట్టే ప్రసాదంతో ఆకలితీర్చుకుంటున్నా'నని చెప్పారు.

సరికొత్త కిక్!

లాటరీ విధానంలో ప్రైవేటు మద్యం దుకాణాల కేటాయింపు

సజావుగా ముగిసిన ప్రక్రియ

పలువురు మహిళలకు దక్కిన షాపులు


గుంటూరు వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో లాటరీ తీస్తున్న జేసీ భార్గవ్‌తేజ


ఎంట్రీపాస్‌లు చూపి లోపలకు పంపిస్తున్న పోలీసులు


ఉదయం 8 గంటల తర్వాత ఒక్కసారిగా వచ్చిన దరఖాస్తుదారులు

ఈనాడు - అమరావతి, న్యూస్‌టుడే - గుంటూరు నేరవార్తలు

గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల్లోని 373 మద్యం దుకాణాలకు లాటరీ ప్రక్రియ సోమవారం సజావుగా ముగిసింది. మూడు జిల్లాల్లోనూ కలెక్టర్లు, సంయుక్త కలెక్టర్లు, ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ శాఖ అధికారులు పర్యవేక్షించారు. లాటరీ కేంద్రాల వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడమే కాకుండా.. ప్రతి దరఖాస్తుదారుడూ ఈ ప్రక్రియలో పాల్గొనేలా చర్యలు తీసుకున్నారు. రాష్ట్రంలో ఒక్క గుంటూరు జిల్లాలోనే కేవలం నాలుగు గంటల వ్యవధిలో లాటరీ ప్రక్రియ ముగియడం విశేషం. డిప్యూటీ కమిషనర్ కె.శ్రీనివాసులు సారథ్యంలో ఎక్సైజ్ యంత్రాంగం అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసింది. లాటరీలో ఎంపికైనవారితో వెంటనే ఫీజులు కట్టించేలా ఎక్సైజ్ అధికారులు అందుబాటులో ఉంచడంతో ఉదయం 11.40 గంటలకే దుకాణాల ఎంపిక ముగిసింది. పల్నాడు, బాపట్ల జిల్లాల్లో మధ్యాహ్నం 2 గంటలదాకా సాగింది. దుకాణాలు దక్కించుకున్నవారు సోమవారం రాత్రికి నిర్దేశిత లైసెన్సు ఫీజులో ఆరో వంతు చెల్లించడంతో మంగళవారం వారికి లైసెన్సులు మంజూరు చేసేలా అధికారులు వేగవంతం చర్యలు చేపట్టారు. వీరి దుకాణాలకు బుధవారం ఉదయానికల్లా మద్యం నిల్వలు సరఫరా చేయాలని సోమవారం రాత్రి డిపో అధికారులకు డీసీ శ్రీనివాసులు ఆదేశాలు జారీ చేశారు. గుంటూరు జిల్లాలో ఏడాదిలో లైసెన్సుల ఫీజుల రూపేణా ఎంత ఆదాయం వస్తుందో.. దరఖాస్తుల రూపంలో అంతకుమించి రావడం గమనార్హం. పల్నాడు జిల్లాలో బెదిరింపులు, నేతల ఒత్తిడితో బయట ప్రాంతాల నుంచి పెద్దగా దరఖాస్తులు రాలేదు. తెలంగాణ రాష్ట్రం నుంచి పలువురు పల్నాడులో దరఖాస్తు చేయాలని ఆసక్తి చూపించగా.. ఒత్తిళ్ల రావడంతో ప్రత్యామ్నాయంగా గుంటూరు జిల్లాలో పోటీపడ్డారు.

జిల్లా	దుకాణాలు	దరఖాస్తులు	దరఖాస్తుల ద్వారా వచ్చిన ఆదాయం (రూపాయలు కోట్లలో)	లైసెన్సుల ద్వారా ఏటా ఆదాయం
గుంటూరు	127	4,448	88.96	87.75
పల్నాడు	129	2,638	52.76	80.55
బాపట్ల	117	2,105	42.10	72.45
మొత్తం	373	9,191	183.82	240.75

గుంటూరు, పల్నాడుల్లో 165 దుకాణాలకు దరఖాస్తులు వేసిన ఓ సిండికేట్‌కు కేవలం ఒక దుకాణమే దక్కింది.

గుంటూరు జిల్లాలో 65 దుకాణాలకు దరఖాస్తు చేసిన ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఓ గ్రూపునకు 3 దుకాణాలు దక్కాయి.

గుంటూరు జిల్లాలో 127 దుకాణాలకుగాను 11 చోట్ల మహిళలకు దక్కాయి. బాపట్ల జిల్లాలో 117 దుకాణాలకుగాను 7 చోట్ల, పల్నాడు జిల్లాలో 129కుగాను 7 చోట్ల మహిళలకు వచ్చాయి.

పాత మద్యం వ్యాపారులు సిండికేట్‌గా ఏర్పడి వంద దరఖాస్తులు చేశారు. వీరికి రెండు మూడు దుకాణాలే దక్కాయి.

బెంగళూరులో పని చేస్తున్న సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మూడు దరఖాస్తులు చేయగా.. గుంటూరు నగరంలోని ఓ దుకాణం దక్కింది.

- మంగళగిరిలో 28 దుకాణాలకుగాను ఆరు దుకాణాలు మహిళలకు దక్కాయి.
- గుంటూరు నగరంలోని పది దుకాణాలకు 30 మంది సిండికేట్‌గా ఏర్పడి రూ. 60 లక్షలు కట్టారు. లాటరీలో వీరెవరికీ దుకాణం దక్కకపోవడం గమనార్హం.
- పాత లిక్కర్ వ్యాపారులు సిండికేట్‌గా ఏర్పడి రూ. 2 కోట్ల రుసుము చెల్లించి వంద దరఖాస్తులు చేశారు. వీరికి రెండు, మూడు దుకాణాలే తగిలాయి.
- గుంటూరు టూటౌన్‌లో ఒక వ్యక్తి ఒకే దరఖాస్తు చేయగా అతనికి లాటరీ తగిలింది.
- వైకాపా ప్రజాప్రతినిధికి చెందిన సోదరుడు తన సిండికేట్ సభ్యులతో కలిసి 20కుపైగా దరఖాస్తులు చేయగా ఒకట్రెండే దక్కినట్లు తెలిసింది.
- ఓ గ్రూపు 159 దరఖాస్తులు వేయగా 2 దుకాణాలే దక్కాయి.
- సిండికేట్‌లుగా దరఖాస్తు చేసినవారిలో చాలామందికి రిక్తహస్తమే ఎదురైంది.
- ఉత్తరప్రదేశ్‌కు చెందిన కొంతమంది మహిళలకు లాటరీ తగిలింది.

వారికి కాదు.. మాకివ్వండి

గుంటూరు జిల్లాలో ఓ ఆసక్తికర సంఘటన చోటుచేసుకుంది. మంగళగిరి-తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలో ఓ మూడు దుకాణాలు ఉత్తరప్రదేశ్ వ్యాపారులకు దక్కాయి. వీటికే రెండు, మూడు లాటరీలు తీయగా స్థానికుల పేర్లు వచ్చాయి. తొలి లాటరీలో ఎంపికైన నోయల్, గోయల్, అతుల్‌సింగ్‌లను పిలవగా వారికి స్థానిక భాష తెలియక సకాలంలో అధికారులను సంప్రదించలేదు. వెంటనే వారి దరఖాస్తుల్లో ఉన్న ఫోన్ నంబర్లకు ఫోన్ చేయగా.. అందులో ఒకరు ఆథరైజేషన్ లేఖతో వచ్చారు. అప్పటికే రెండు, మూడో లాటరీ విజేతలు.. ఇతర ప్రాంతాలవారికి కాకుండా స్థానికులకే దుకాణాలు కేటాయించాలని హడావుడి చేశారు. అధికారులు మాత్రం సమీరా ఆనందంతో అంతా సద్దుమణిగింది.

నేటితో ముగియనున్న పాత విధానం

గత మద్యం విధానం మంగళవారం ముగియనుంది. బుధవారం నుంచి కొత్తమద్యం పాలసీ అందుబాటులోకి వస్తుంది. మంగళవారం నాటికి విక్రయం కాగా మిగిలిన స్టాకు మొత్తాన్ని డిపోలకు అందజేయాలని ఇప్పటికే ప్రభుత్వ మద్యం దుకాణాలకు సమాచారమిచ్చారు. బుధవారం ఉదయం నుంచి ప్రైవేటు దుకాణాలు అందుబాటులోకి వస్తాయి.

ఉదయం నుంచే ఉత్కంఠ

గుంటూరు జిల్లా లాటరీ ప్రక్రియ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో నిర్వహించారు. ఓవైపు వర్షం కురుస్తున్నా ఉదయం 7 గంటల సమయానికే దరఖాస్తుదారులు చేరుకున్నారు. దుకాణాలు దక్కుతాయా లేదా? అన్న ఉత్కంఠతో టెన్షన్ పడ్డారు. 127 దుకాణాలకుగాను విడతలవారీగా క్రమసంఖ్యలో దరఖాస్తుదారులను లోపలికి పంపించారు. ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసులు, ఈఎస్ అరుణకుమారితో కలిసి సంయుక్త కలెక్టర్ భార్గవతేజ లాటరీ తీశారు. ఒక్కో దుకాణానికి.. దరఖాస్తుదారులందరినీ పిలిచి వారి ముందే టోకెన్లు చూపించి ఓ డబ్బాలో వేసి లాటరీ తీశారు. మొదటి దుకాణానికి 34 దరఖాస్తులురాగా.. మలిశెట్టి సుబ్బారావుకు దక్కింది. లాటరీ కేంద్రం వద్దకు మహిళలు సైతం భారీగా తరలివచ్చారు. దుకాణాలు దక్కినవారిలో గుంటూరు జిల్లావాసులతోపాటు తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలకు చెందినవారు కూడా ఉన్నట్లు చెబుతున్నారు.

అంతా వారి పెత్తనమే!

- ఏళ్ల తరబడి పాతుకుపోయిన వర్క్ ఇన్‌స్పెక్టర్లు
- గుత్తేదారులతో కుమ్మక్కు..
- ఏఈలను తప్పుదోవ పట్టిస్తున్న వైనం

ఈనాడు - అమరావతి

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని వర్క్ ఇన్‌స్పెక్టర్లు, ఫిట్టర్లు, ట్యాప్ ఇన్‌స్పెక్టర్లు ఏళ్ల తరబడి పాతుకుపోయి అన్నింటా తామై శాసిస్తున్నారు. ఏఈలకు దిశా నిర్దేశం చేస్తున్నది వీరే. జీఎంసీ ఆదాయానికి గండి పడకుండా చూడాల్సిందిపోయి.. గుత్తేదారులకు అనుకూలంగా వ్యవహరిస్తూ సొంతిళ్లు చక్కదిద్దుకుంటున్నారు. క్షేత్రస్థాయిలో ఉంటూ ఆయా పనులు నిర్దేశిత ప్రమాణాల మేరకు జరుగుతున్నాయా? కంకర, ఇసుక, సిమెంటు తదితర మెటీరియల్స్‌ను తగు నిష్పత్తిలో వినియోగిస్తున్నారా? అనేవి నిశితంగా పరిశీలిస్తూ.. లోపాలుంటే వెంటనే ఏఈలకు తెలియజేయాలి. కానీ.. ఆ పని జరగడం లేదు.

దీనికేం చెబుతారు?



- ఇటీవల బ్రాడీపేట 4/16 రహదారి నిర్మించారు. పనుల్లో నాణ్యత లోపాల వల్ల మొన్నీమధ్య కురిసిన వర్షాలకు కొట్టుకుపోయింది. ఎక్కడికక్కడ తారు పొర పైకి లేచి కంకర బయటపడింది. పని జరుగుతున్నప్పుడే వర్క్ ఇన్‌స్పెక్టరు క్షుణ్ణంగా పరిశీలించి ఉంటే ఈ పరిస్థితి ఉండేది కాదు.
- మరో ఏఈ తన పరిధిలో నిర్మించిన ఓ రహదారికి కొలతలు తీసి ఎంబుక్‌లో నమోదు చేసి డీఈకి పంపించారు. అనుమానం వచ్చిన డీఈ క్షేత్రస్థాయికి వెళ్లి మరోసారి కొలతలు తీశారు. దీంతో బీటీ రహదారి వెడల్పు 11 మీటర్లు ఉంటే.. 13 మీటర్లుగా; పొడవు 570 మీటర్లు నిర్మిస్తే 770 మీటర్లుగా తప్పులడు కొలతలతో గుత్తేదారుకు ఎక్కువ బిల్లు దక్కేలా మాయ చేసినట్టు తేలింది. దీన్ని డీఈ అడ్డుకున్నారు.
- ఎంబుక్ నమోదుకు సంబంధించిన కొలతల ప్రక్రియ మొత్తాన్ని చాలావరకు వర్క్ ఇన్‌స్పెక్టర్లే చేస్తున్నారు. పనుల్లో నాసిరకం మెటీరియల్ వాడినా పట్టించుకోకపోవడం, ఎంబుక్ కొలతల్లో మాయాజాలం ప్రదర్శిస్తూ అంతిమంగా నగరపాలక నష్టపోయేలా వ్యవహరిస్తున్నారు.
- కుళాయి కనెక్షన్ల మంజూరులో ట్యాప్ ఇన్‌స్పెక్టర్లు చేతివాటం ప్రదర్శిస్తున్నారు. అనధికార కనెక్షన్లతో సొంత ప్రయోజనం చూసుకుంటున్నారు.


పాతుకుపోవడం వల్లనే...

బినామీ పేర్లతో కాంట్రాక్టు పనులు చేస్తున్న వర్క్‌ఇన్‌స్పెక్టర్లు ఒకేచోట దీర్ఘకాలంగా పాతుకుపోయారు. కొంతమందైతే నిబంధనలకు విరుద్ధంగా ఎమర్జెన్సీ పనులు (సీ బిల్లులు) చేస్తున్నారు. ఒక్కొక్కరు 15-20 ఏళ్ల నుంచి ఒకే ప్రాంతంలో పని చేస్తూ అక్కడ పూర్తి పట్టు సాధించి ఏఈ, డీఈలను బెదరగొడుతున్నారు. ఇటీవల బదిలీల్లో వీరే కొందరికి ప్రజాప్రతినిధుల నుంచి సిఫార్సు లేఖలు ఇప్పించినట్టు సమాచారం. పనుల అంచనాల తయారీలోనూ పారదర్శకత లోపిస్తోంది. పనుల్లో ఏ మెటీరియల్ వాడారో వర్క్ ఇన్‌స్పెక్టర్లు రాసిచ్చిందే ఏఈలు ఎంబుక్కుల్లో నమోదు చేస్తున్నారు. వీరే కాదు.. కొంతమంది నాన్ టెక్నికల్ వర్క్ ఇన్‌స్పెక్టర్లు కంప్యూటర్ సంబంధిత విధులు నిర్వర్తిస్తూ ఆయా విభాగాల్లో చక్రం తిప్పుతున్నారు. కనీసం అంతర్గత బదిలీలు సైతం చేయడం లేదు.

జై భవానీ..

దీక్షాధారులతో ఇంద్రకీలాద్రిపై క్యూలైన్లు రద్దీ

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే




ఘాట్‌రోడ్డు వద్ద అమ్మవారికి నమస్కరిస్తూ..


తరలివస్తున్న భవానీలు

దసరా శరన్నవరాత్రి వేడుకలు ముగిసినా ఇంద్రకీలాద్రిపై జగన్మాత దుర్గమ్మ దర్శనానికి భవానీ దీక్షాధారుల రద్దీ సోమవారం కూడా కొనసాగింది. క్యూలైన్లు భక్తులతో కిటకిటలాడాయి. మరో రెండు రోజులు భవానీ దీక్షాధారులు అమ్మవారి దర్శనానికి వచ్చినా ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేసినట్లు దేవస్థానం అధికారులు తెలిపారు. ఇరుముడి సమర్పించిన భక్తులకు అవసరమైన ప్రసాదాలను కౌంటర్లలో సిద్ధం చేశారు. వినాయకుడి గుడి నుంచి క్యూలైన్‌లో వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకొని కనకదుర్గానగర్‌కు చేరుతున్నారు. కనకదుర్గానగర్‌లో అన్నప్రసాదం స్వీకరించిన భక్తులు ప్రసాదాల కౌంటర్ల వద్ద బారులు తీరుతున్నారు.

మూలా నక్షత్రం నాటి నుంచి ఉత్సవాలు ముగిసేంత వరకు భక్తుల రద్దీ కొనసాగుతుండటంతో ప్రసాదాల కౌంటర్లు పెంచాల్సిన అవసరం వచ్చింది. 11 లడ్డూ విక్రయ కేంద్రాలు మాత్రమే కనకదుర్గా నగర్‌లో ఉన్నాయి. ఇవి కాకుండా పలు ప్రాంతాల్లో కేంద్రాలు ఏర్పాటు చేసి నామమాత్రంగా విక్రయించారు.

ఈసారి ఆరు లడ్డూలు ఉన్న బాక్సును రూ.100గా ధర నిర్ణయించి విక్రయించారు. వీటికి డిమాండ్ బాగా పెరిగింది.


కనకదుర్గా నగర్‌లో భక్తుల తాకిడి

రికార్డు స్థాయిలో లడ్డూ విక్రయాలు

ఇంద్రకీలాద్రిపై నిర్వహించిన దసరా ఉత్సవాల్లో రికార్డు స్థాయిలో సుమారు 25 లక్షల లడ్డూ ప్రసాదాల విక్రయాలు జరిగాయి. మరో రెండు లక్షలు విక్రయాలకు సిద్ధంగా ఉన్నాయి. వేడుకలు ముగిసిన తర్వాత కూడా భవానీ దీక్షాధారుల రద్దీ కొనసాగుతుండటంతో ప్రసాదాలకు డిమాండ్ పెరిగింది. ఈ ఉత్సవాల్లో దాదాపు 15 లక్షల మంది భక్తులు అమ్మవారి దర్శనం చేసుకున్నారని అంచనా.

అల్పపీడనం.. అంతటా వర్షం

గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు జలమయం


పెదనందిపాడు: పత్తి పొలంలో నిలిచిన వర్షపు నీరు

కలెక్టరేట్ (గుంటూరు), న్యూస్‌టుడే: అల్పపీడన ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. సోమవారం వేకువజాము నుంచే జిల్లాలో వర్షపు జల్లులు మొదలయ్యాయి. 11 గంటల తర్వాత కొద్దిసేపు ఆగినా మళ్లీ జల్లులు కురుస్తూనే ఉన్నాయి. పలుచోట్ల రోడ్లపై వర్షపునీరు నిలిచి మడుగులను తలపిస్తున్నాయి. గుంటూరు నగరంతో పాటు కాకుమాను, పెదనందిపాడు, ప్రత్తిపాడు, పెదకాకాని, వట్టిచెరుకూరు, తాడికొండ తదితర ప్రాంతాల్లో వర్షం కురుస్తూనే ఉంది.

నగరంలో రాకపోకలకు ఇబ్బంది

గుంటూరు నగరంలో ఆదివారం అర్ధరాత్రి తర్వాత నుంచి వర్షపు జల్లులు కురుస్తూనే ఉన్నాయి. వేకువ జాము నుంచి తెరిపివ్వకుండా కురుస్తున్న వర్షంతో నగరంలో రాకపోకలకు తీవ్ర ఇబ్బంది ఏర్పడింది. దసరా పండగ అనంతరం సోమవారం పాఠశాలలు పునఃప్రారంభం కావడంతో విద్యార్థులను తీసుకెళ్లేందుకు వర్షం ఆటంకంగా మారింది. ప్రధాన రహదారులతో పాటు శివారు ప్రాంతాల్లోనూ రోడ్లపై వర్షపు, మురుగు నీరు నిలిచింది. దీంతో పాదచారులు సైతం రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. కంకరగుంట ఆర్‌యూబీ వద్ద నీరు నిలిచిపోవడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. మూడు వంతెనల వద్ద మోస్తరు వర్షపు, మురుగునీరు చేరడంతో రాకపోకల సమయంలో మురుగునీరు చింది వాహనచోదకులపై పడుతోంది. ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.

- వరుస వర్షాలతో పంట పొలాల్లోనూ మోస్తరుగా నీరు నిలిచింది. రైతులు నీటిని బయటకు పంపుతున్నారు. భారీ వర్షం కురిస్తే జిల్లాలోని పంటలు నష్టపోయే పరిస్థితులు ఉన్నాయంటున్నారు రైతులు.

విద్యుత్తు తీగలు తెగితే.. 1912కి ఫోన్ చేయండి

గుంటూరు విద్యుత్తు: భారీ వర్షాల నేపథ్యంలో విద్యుత్తు తీగలు తెగితే వెంటనే 1912 లేదా 94408 17526 నంబరుకు ఫోన్ చేయాల్సిందిగా గుంటూరు సర్కిల్ పర్యవేక్షక ఇంజినీరు కేవీఎల్ఎన్ మూర్తి తెలిపారు. ఇందుకోసం 24 గంటలు పనిచేసే విధంగా విద్యుత్తు భవన్‌లో ప్రత్యేకంగా కంట్రోల్ గదిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తడిచిన స్తంభాలను తాకొద్దని సూచించారు. తేమ ఎక్కువగా ఉంటున్నందున గృహాల్లో విద్యుత్తు ఉపకరణాలు వినియోగించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని కోరారు.

మాచవరం వద్ద కుంగిన రైల్వే ట్రాక్

చెన్నై- విజయవాడ మార్గంలో రైళ్ల రాకపోకలకు అంతరాయం

పొన్నూరు, గుంటూరు రైల్వే, న్యూస్‌టుడే: చెన్నై నుంచి విజయవాడ వెళ్లే మార్గంలో పొన్నూరు మండలం మాచవరం రైల్వేస్టేషన్ సమీపంలో ఇటీవల రైల్వే ట్రాక్ ఒక వైపు కుంగింది. రెండు రోజులు నుంచి వర్షాలు కురవడంతో అక్కడ ప్రమాదకరంగా ఉంది. రైళ్లను అతి తక్కువ వేగంతో కొనసాగిస్తున్నారు. రైల్వే శాఖ ఉన్నతాధికారులు ఆ ప్రాంతాన్ని పరిశీలించి యుద్ధ ప్రాతిపదికపై మరమ్మతుల ప్రక్రియను చేపట్టగా.. వర్షం అడ్డంకిగా మారింది. మాచవరంలో సిగ్నల్ వ్యవస్థ పనిచేయకపోవడంతో సోమవారం రాత్రి తిరుపతి నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్న వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు నిలిచిపోయింది. రైల్వే ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు ఆ రైలును అప్పికట్ల నుంచి నిడుబ్రోలు వరకు నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాక్‌పై పంపారు. అదే ట్రాక్‌లో మిగిలిన రైళ్లను పంపిస్తున్నారు.

పల్లెల్లో పండగ

మొదటి రోజు 19 పనులకు శ్రీకారం


పెదకాకాని సుందరయ్యకాలనీలో సీసీ రోడ్డు పనులకు ప్రారంభోత్సవ శిలాఫలకం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్

జిల్లాపరిషత్తు (గుంటూరు), న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పల్లె పండగ కార్యక్రమం జిల్లాలో మొదటి రోజు సందడిగా ప్రారంభమైంది. గ్రామాల్లో అభివృద్ధి పనులను చేపట్టడం ద్వారా మౌలిక వసతులు సమకూరనున్నాయి. పల్లె పండగ వారోత్సవాల్లో భాగంగా సోమవారం జిల్లాలోని 17 గ్రామ పంచాయతీల్లో 19 పనులకు భూమి పూజ చేసి శ్రీకారం చుట్టారు. పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్, ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు, తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ నియోజకవర్గాల్లో జరిగిన కార్యక్రమాల్లో పాల్గొని భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టరు శంకర్, జిల్లాపరిషత్తు సీఈవో జ్యోతిబసు, డీపీవో దుగ్గిరాల మండలాల్లో జరిగిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

ప్రజాభిప్రాయంతోనే ఎంపిక

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామసభలు నిర్వహించి అభివృద్ధి పనులు ఏం చేయాలనేది ప్రజల నుంచి అభిప్రాయాలు, సలహాలు స్వీకరించి అందుకనుగుణంగా పనులను ఎంపిక చేసి ఆమోదించారు. జిల్లాలో మొత్తం 176 పనులను రూ.15.35 కోట్లతో ప్రభుత్వం ఆమోదించింది. వీటిలో 160 సీసీ రోడ్లను రూ.15.35 కోట్లతో, 16 సీసీ డ్రెయిన్లు రూ.1.42 కోట్లకు పరిపాలన అనుమతులు మంజూరు చేశారు. ఈనెల 20వ తేదీ వరకు జరగనున్న పల్లె పండగ వారోత్సవాల్లో ఎమ్మెల్యేలు ముందస్తుగా పేర్కొన్న విధంగా ఆయా గ్రామాల్లో అభివృద్ధి పనులకు భూమి పూజ చేసి ప్రారంభిస్తారు. కలెక్టరు ఎస్.నాగలక్ష్మి జిల్లా పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, తాగునీటి సరఫరా విభాగం అధికారులకు పనులు విభజన చేసి సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. దాంతో జిల్లా స్థాయి అధికారులు మండలాలను కేటాయించుకుని పనుల ప్రారంభ కార్యక్రమాల్లో పాల్గొని మండల స్థాయి అధికారులను సమన్వయం చేసుకుంటున్నారు. గ్రామాల్లో సీసీ రోడ్లు నిర్మించడం ద్వారా రవాణా సౌకర్యం మెరుగుపడనుంది. ఉపాధి హామీ పథకంలో చేసిన పనుల్లో 60 శాతం నిధులు కూలీలకు, 40 శాతం మెటీరియల్ కాంపొనెంట్‌కు ప్రభుత్వం కేటాయిస్తుంది. 40 శాతం నిధుల నుంచే సీసీ రోడ్లు, డ్రెయిన్ల పనులు చేపట్టారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో గ్రామసభలు నిర్వహించకుండానే ప్రభుత్వంలో కీలకమైన నాయకులు చెప్పిన పనులు చేసి నిధులు మళ్లించారు. గ్రామాల్లో ఏ పనులు చేశారనే వివరాలు కూడా తెలియని పరిస్థితి. కూటమి ప్రభుత్వం మాత్రం గ్రామసభలు నిర్వహించి ప్రజలను భాగస్వాములను చేసి వారి సూచనలకు అనుగుణంగా అభివృద్ధి పనులను చేయడంతో అందరూ స్వాగతిస్తున్నారు.

సంక్రాంతి నాటికి పూర్తి చేసేలా చర్యలు

పల్లె పండగ వారోత్సవాల్లో మంజూరు చేసిన 176 పనులకు ఈనెల 20వ తేదీ వరకు భూమి పూజ చేసి పనులు ప్రారంభింపజేస్తాం. సంక్రాంతి పండగ నాటికి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టరు ఆదేశించారు. ప్రజాప్రతినిధుల సూచనలు, వారి సహకారం తీసుకుని పనులు సకాలంలో పూర్తి చేసి వినియోగంలోకి తీసుకొస్తాం.

- శంకర్, డ్వామా ప్రాజెక్టు డైరెక్టరు

అర్జీలు గడువు లోగా పరిష్కరించండి

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే



ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న డీఆర్వో పెద్ది రోజా

ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్)కు 80 అర్జీలు వచ్చాయి. కలెక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ హాలులో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి పెద్ది రోజా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. అనంతరం అర్జీలపై అధికారులతో సమీక్షిస్తూ అర్జీలు పెండింగ్‌లోకి వెళ్లకుండా నిర్దేశిత సమయంలోగా పరిష్కారం చూపాలన్నారు. పరిష్కరించిన అర్జీలు తిరిగి తెరుచుకోకుండా చూసుకోవాలన్నారు. అనంతరం కోర్టు కేసులకు సంబంధించి శాఖల వారీగా పెండింగ్ అంశాలపై సమీక్షించారు. కార్యక్రమంలో ప్రత్యేక ఉప కలెక్టర్ లక్ష్మీకుమారి, ఆర్డీవో కె.శ్రీనివాసరావు, ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలంలో సెల్‌టవర్లు..



ఫిర్యాదు చేసిన తక్కెళ్లపాడు వాసులు రాజరమేష్, చంద్రశేఖర్

ప్రభుత్వ పోరంబోకు స్థలంలో సెల్ టవర్లను ఏర్పాటు చేయడమే కాకుండా ఏళ్లుగా ప్రైవేటు వ్యక్తి అద్దెలు వసూలు చేసుకుంటున్నాడని ప్రజా సమస్య పరిష్కార వేదికలో ఫిర్యాదు చేశారు తక్కెళ్ళపాడు గ్రామస్థులు కిలారు రాజరమేష్, అప్పసాని చంద్రశేఖర్. ప్రభుత్వ పోరంబోకు స్థలంలో సెల్‌టవర్లను నిర్మించి ప్రతి నెలా రూ.80 వేల వరకు అద్దె వసూలు చేసుకుంటున్నారని ఆరోపించారు. వాస్తవానికి ఆ నగదు గ్రామ పంచాయతీకి రావాల్సి ఉందన్నారు. ఇదే విషయం పంచాయతీ కార్యాలయంలో తెలిపినా చర్యలు తీసుకోలేదన్నారు. ప్రైవేటు వ్యక్తి వసూలు చేసిన అద్దెను పంచాయతీకి జమ చేయించాలన్నారు.

భర్త తరఫున బంధువుల వేధింపులు



పీజీఆర్ఎస్‌కు వచ్చిన మల్లవరపు వెంకాయమ్మ

భర్త తరఫున బంధువులు తనను వేధిస్తున్నారంటూ మల్లవరపు వెంకాయమ్మ అర్జీ అందించారు. భర్త, ఆయన బంధువులు తనను వేధిస్తున్నారని వాపోయారు. తనను, తన ముగ్గురు పిల్లలను ఇంటి నుంచి బయటకు పంపించారని, స్టేషన్‌లో కేసు పెడితే రాజీ కుదుర్చుతామని పిలిపించి అన్యాయం చేశారని వాపోయారు. అధికారులు స్పందించి ఇంటి వాటాను పిల్లలకు ఇప్పించాలని కోరుతున్నారు.

పెట్టుబడి తక్కువ.. రాబడి ఎక్కువ



ప్రకృతి సాగు రైతు అనుభవాలు ఇవే..

రేవేంద్రపాడు(దుగ్గిరాల), న్యూస్‌టుడే



ప్రకృతి వ్యవసాయంలో పెట్టుబడి తక్కువ ఉంటుంది.. ఆరోగ్యవంతమైన ఉత్పత్తులు వస్తాయి... వీటికి గిరాకీ కూడా ఎక్కువేనంటున్నారు రేవేంద్రపాడుకు చెందిన రైతు శృంగారపాటి సాయికుమార్. రెండేళ్లుగా తాను ఇదే విధానం అవలంబిస్తున్నానని ఆయన తెలిపారు. తమ గ్రామంలో చుట్టూ ఉన్న దాదాపు 15 ఎకరాల రైతులు ఇదే రీతిన సాగు చేస్తున్నారని చెప్పారు. ఆయన చేస్తున్న ప్రకృతి వ్యవసాయం తీరు, ఖర్చు తదితర విషయాలు నేరుగా కర్షకుని మాటల్లోనే..

ఎరువులు, పురుగుమందులు వేసే విధానంలో ఎలా దుక్కులు చేస్తారో మేము అలానే చేస్తాం. కాకుంటే



ప్రకృతి వ్యవసాయ విధానంలో సాగు చేస్తున్న వరి చేలు

పశువుల పేడతో ఉన్న కంపోస్టు ఎరువు చేలో వేస్తాం. వారం రోజుల తర్వాత ద్రవజీవామృతం 400 కిలోలు చేనుమీద చల్లుతాం. తర్వాత నవధాన్యాలు చల్లుతాం. అప్పుడు నారుమడి దగ్గరకు వస్తాం. విత్తనాల్ని జీవామృతంతో శుద్ధి చేస్తాం. ప్రకృతి వ్యవసాయంలో 15 కిలోలు సరిపోతాయి. దీనికి రూ.900 ఖర్చు అవుతుంది. దుక్కికి రూ.700, దమ్ముకు రూ.2000 అవుతుంది. నాటు వేసినందుకు రూ. 5 వేలు, జీవామృతం రెండు సార్లు తయారు చేస్తే రూ.700 వరకూ వ్యయమవుతుంది. 30 కోడిగుడ్లు, నిమ్మకాయల రసం రెండింటికీ కలిపి రెండు దఫాలకు రూ.1400 అవుతుంది. కోత యంత్రంతోనే చేస్తాం. దీనికి ఎకరాకు రూ. 3500 అవుతుంది. రూ.40 చొప్పున లింగాకర్షణ బుట్టలు ఇరవై తెస్తాం. రూ.10 చొప్పున పసుపురంగు అట్టలు 20 వరకూ మేమే కొనుక్కుని తెచ్చుకుంటాం. ఈ రెండింటికీ కలిపి రూ.1000 అవుతుంది. మొత్తం మీద రూ.15 వేలతో అయిపోతుంది. అదే సాధారణ పద్ధతిలో అయితే పురుగుమందులు, ఎరువుల ధరలే ఎక్కువగా ఉన్నాయి.

దిగుబడి, ఆదాయం ఇలా..

దిగుబడి ఎకరాకు 30 బస్తాలు (బస్తా 70 కిలోలు). ఎటువంటి ఎరువులు వేయం కాబట్టి ఎక్కువ ధరకు కొంటారు. ప్రకృతి వ్యవసాయంలో వచ్చిన బియ్యం కిలో రూ.90 ఉంది. 30 బస్తాలకు తవుడు పోను 1740 కిలోల వరకూ బియ్యం వస్తాయి. కిలో రూ.90 చొప్పున వేసుకున్నా రూ.1,56,600 ఆదాయం వస్తుంది. కౌలుతో కలిపి మొత్తం ఖర్చు రూ.50 వేలు అవుతోంది. సాధారణ సాగుతో పోల్చితే ప్రకృతి వ్యవసాయంలో పెట్టుబడి తక్కువ.. రాబడి మెరుగ్గా ఉంటుంది.

జున్ను పాలు.. దూడలకు మేలు

లేగ దూడల పోషణ పరంగా శ్రద్ధ తీసుకుంటే అవి సకాలంలో మంచి పాడిపశువులుగా తయారవుతాయని ప్రత్తిపాడు పశువైద్యశాల సహాయ సంచాలకులు కె.శ్రీనివాస రెడ్డి తెలిపారు. దూడల పోషణకు సంబంధించి ఆయన పలు సూచనలు చేశారు. చూడి పశువులకు ఏడో నెల నుంచే అదనంగా దాణా ఇవ్వాలి. దూడల్లో వ్యాధి నిరోధక శక్తి పెంపొందించేందుకు రోజుకు రెండు,



మూడు సార్లు చొప్పున మొదటి మూడు రోజులు జున్నుపాలు తాగించాలి. పుట్టిన గంటలోపే జున్నుపాలు తాగించాలి. తాగలేని దూడలను తల్లి వద్ద నిలబెట్టి తాగేలా సహకరించాలి. లేదంటే సీసాలో పోసి పాల పీక అమర్చి తాగించాలి. జున్నుపాలలో శక్తినిచ్చే పదార్థాలు, విటమిన్లు, ఖనిజ లవణాలు ఎక్కువగా ఉంటాయి. ముఖ్యంగా దూడలను వ్యాధుల బారి నుంచి రక్షించే 'ఆంటీనాడీస్' జున్నుపాల ద్వారానే లభ్యమవుతుంది. ఈ పాలు తాగిన దూడల్లో పారుడు వ్యాధులు, ఏలిక పాములు ఆశిస్తాయి. జున్నుపాలు విరేచనంగా పనిచేయడంతో దూడలకు మలబద్ధక సమస్యలు ఉండవని శ్రీనివాస రెడ్డి తెలిపారు.

– ప్రత్తిపాడు, న్యూస్‌టుడే

సమస్య: రబీలో కంది, మినుము, పెసర పంటల సాగుకు అనువైన రకాలు, సాగు విధానాలు ఏమిటి?
-కోటేశ్వరరావు, బడేపురం, తాడికొండ మండలం.



సమాధానం: కంది పంటకు ఎల్ఆర్‌జీ-52, ఎల్ఆర్‌జీ-133-33, ఎల్ఆర్‌జీ-5063, ఎల్ఆర్‌జీ-41 రకాలు అనువైనవి. కందిలో ఖరీఫ్ రకాలను కూడా రబీలో సాగు చేసుకోవచ్చు. ఇవి ఖరీఫ్‌లో 120 రోజులకు పూతకు వస్తే.. రబీలో 90 రోజులకు పూతకు వస్తాయి. రబీలో కంది ఎదుగుదల ఖరీఫ్‌లో మాదిరిగా అంతగా ఉండదు. అందువల్ల 3 అడుగుల దూరంలో సాళ్లను వేసుకోవాలి. 6 అంగుళాల దూరంలో పాదులు ఉండేటట్లు చూసుకోవాలి. విత్తన మోతాదు పెంచుకోవాలి. ✪ రబీలో మినుము పంటను పాలిష్, పల్లాకు తెగులు తట్టుకునేందుకు ఎల్‌బీజీ-884, జీబీజీ-1, ఎల్‌బీజీ-752 రకాలను సాగు చేసుకోవచ్చు. పి.యు-31 సాదా రకం పల్లాకును తట్టుకుంటుంది. ✪ పెసర పంటలో పల్లాకు తెగులును తట్టుకునేందుకు మెట్ట పొలంలో ఎల్‌జీజీ-607, ఎల్‌జీజీ-630 వంగడాలను సాగు చేసుకోవాలి.



– డాక్టర్ ఎం.నగేష్, గుంటూరు ఏరువాక కేంద్రం సమన్వయకర్త.

– న్యూస్‌టుడే, జిల్లాపరిషత్తు (గుంటూరు)

వరి పైరులో పొడ తెగులు నివారణ

వరి పైరులో పొడ తెగులు సోకడంతో దుబ్బులు ఎండిపోతాయని, సస్యరక్షణ చర్యలు చేపట్టడం ద్వారా పంటను కాపాడుకోవచ్చని పొన్నూరు వ్యవసాయశాఖాధికారి డేగల వెంకట రామయ్య తెలిపారు. తెగులు లక్షణాలు, వాటి నివారణ చర్యలను ఆయన వివరించారు. తెగులు ఫలితంగా నీటి మట్టానికి దగ్గరలో ఉండే ఆకుల తొడిమెలపై 2-3 సెం.మీ పొడవు గల దీర్ఘ వృత్తాకర మచ్చలు ఏర్పడతాయి. వీటి అంచులు ముదురు గోధుమ, నల్లని రంగును కలిగి మధ్య భాగంలో బూడిద రంగుతో పాము పొడను పోలిన మచ్చలు ఏర్పడతాయి. తెగులు ఉద్ధృతి ఎక్కువగా ఉన్నప్పుడు ఇవి ఒక దానితో ఒకటి కలిసిపోవడం వల్ల మొక్కలు పూర్తిగా ఎండిపోతాయి. వెన్ను పైకి వచ్చే సమయంలో తీవ్రంగా ఆశిస్తే తాలు గింజలు ఏర్పడతాయి. నత్రజని ఎరువులను మోతాదుకు మించి ఉపయోగించడం, గాలిలో తేమ ఎక్కువగా ఉండి, మబ్బు, వర్షపు జల్లులతో కూడిన వాతావరణంలో ఈ తెగులు త్వరగా వ్యాప్తి చెందుతుంది. దీని నివారణకు హెక్సాకొనజోల్ 1.5 మి.లీ. మందును లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

– పొన్నూరు, న్యూస్‌టుడే

జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపిక



క్రీడాకారులతో శిక్షకులు

మంగళగిరి, న్యూస్‌టుడే: గోవాలో ఈ నెల 14 నుంచి 18వ తేదీ వరకు జరిగే నేషనల్ బెంచ్‌ప్రెస్ ఛాంపియన్‌షిప్ పోటీలకు గుంటూరు జిల్లాకు చెందిన ముగ్గురు క్రీడాకారులు ఎంపికైనట్లు జిల్లా అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు విజయ భాస్కరరావు, షేక్ సందాని సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. మెన్ జూనియర్ బెంచ్ ప్రెస్‌కు రమేష్‌శర్మ, ఉమెన్ బెంచ్‌ప్రెస్‌కు శాంత కుమారి, జ్యోతివర్మ ఎంపికైనట్లు పేర్కొన్నారు.

టీవీ, సినిమా అధ్యయన కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

ఏ.ఎన్.యు, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఎంఏ టీవీ, సినిమా అధ్యయన కోర్సులో చేరేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సమన్వయకర్త డాక్టర్ మధుబాబు ప్రకటనలో పేర్కొన్నారు. సినిమా రంగంపై ఆసక్తి ఉన్న అభ్యర్థులెవరైనా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. డాక్యుమెంటరీ, ఆర్ట్ ఆఫ్ ఫిల్మ్ డైరెక్షన్, క్రియేటివ్ లైటింగ్, ఎడిటింగ్, స్క్రీన్ రైటింగ్, స్టోరీ బోర్డు, సినిమాటోగ్రఫీ, ఫిలింగ్రామర్ సబ్జెక్టులను బోధిస్తామని తెలిపారు. యూజీసీ ఆదేశాల మేరకు బోధనతో పాటు 50 శాతం ప్రాక్టికల్ మార్కులుంటాయని చెప్పారు. ఏదైనా డిగ్రీ పూర్తి చేసిన వారంతా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

17 నుంచి జిమ్నాస్టిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీలు

గుంటూరు క్రీడలు, న్యూస్‌టుడే: రాష్ట్ర జిమ్నాస్టిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏపీ అంతర్ జిల్లాల జిమ్నాస్టిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీలు నిర్వహించనున్నట్లు సంఘ కార్యదర్శి సుబ్బారావు తెలిపారు. సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ విభాగాల్లో బీఆర్ స్టేడియంలోని జిమ్నాస్టిక్స్ హాలులో ఈనెల 17 నుంచి 19వ తేదీ వరకు పోటీలు జరుగుతాయన్నారు. 250 మంది క్రీడాకారులు హాజరవుతారన్నారు. వివరాలకు 93936 52577, 81431 43222 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

ఒరిగినా పట్టించుకోరా?



పెదకాకాని మండలం వెనిగండ్ల నుంచి జొన్నలగడ్డ మార్గంలో పొలాలను ఆనుకుని ఉన్న విద్యుత్తు స్తంభాలు తరచూ ఒరిగి రైతులను కలవరపెడుతున్నాయి. ఇటీవల స్తంభాలు ఒరిగాయని 'ఈనాడు'లో ప్రచురించగా.. వెంటనే స్పందించిన అధికారులు తాత్కాలికంగా సరిచేసి చేతులు దులిపేసుకున్నారు. ప్రస్తుత వర్షాలకు మళ్లీ స్తంభాలు ఒరిగిపోతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్తంభాలు ఒరగకుండా శాశ్వత పరిష్కారం చూపాలని రైతులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, కలెక్టరేట్(గుంటూరు)**

ఎన్జీ రంగా సాహిత్య పురస్కారం-2024 విజేతలు

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: ఆచార్య ఎన్జీ రంగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో 2024 సంవత్సరానికి సాహిత్య పురస్కారాల ఎంపిక పూర్తయిందని ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ జక్కంపూడి సీతారామారావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్జీ రంగా సాహిత్య పురస్కారం 2024 కోసం రెండు రాష్ట్రాల రచయిత్రుల నుంచి నవలలు ఆహ్వానించామన్నారు. వచ్చిన వాటిలో న్యాయ నిర్ణేతల అభిప్రాయం మేరకు వి.శాంతిప్రబోధ రచించిన 'బతుకు సేద్యం' నవలకు ప్రథమ బహుమతి రూ.10,000, సి.సుజాత రాసిన పచ్చబొట్టు నవలకు ద్వితీయ బహుమతి రూ.5000 ప్రదానం చేస్తామన్నారు. విశిష్ట బహుమతిని నీలం పురాశి నవలా రచయిత్రి చంద్రలత పొందారని చెప్పారు. విజేతలకు నవంబరు 7న బృందావన గార్డెన్స్ శ్రీవేంకటేశ్వర స్వామి దేవాలయంలో జరిగే ఆచార్య ఎన్జీ రంగా జయంతి సభలో సత్కారంతో పాటు బహుమతి ప్రదానం చేయనున్నట్లు పేర్కొన్నారు.

వైకాపా అరాచకాలపై చర్యలు తీసుకోవాలి

మూడో రోజు కొనసాగిన నిరాహార దీక్ష



దీక్షలో పాల్గొన్న శ్రీలక్ష్మి

గుంటూరు నగరం, న్యూస్‌టుడే: వైకాపా ప్రభుత్వ పాలనలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు చేసిన అక్రమాలు, అరాచకాలపై ప్రభుత్వం విచారణ చేసి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదర్శ మహిళా మండలి అధ్యక్షురాలు కె.శ్రీలక్ష్మి డిమాండ్ చేశారు. గత ఐదు సంవత్సరాల వైకాపా పాలనలో అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆదర్శ మహిళా మండలి ఆధ్వర్యంలో చేపట్టిన స్వీయ గృహ నిర్బంధ ఆమరణ నిరాహార దీక్ష మూడో రోజు సోమవారం కొనసాగింది. శ్రీలక్ష్మి మాట్లాడుతూ.. సార్వత్రిక ఎన్నికల ముందు నుంచి బాధితులకు న్యాయం చేయాలని పోరాటం చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఇప్పటికీ వైకాపా నాయకులు బహిరంగంగా గంజాయి విక్రయాలు చేస్తున్నారని, ఆస్తుల కోసం పేదలను బెదిరిస్తున్నారన్నారు. అధికారులు తక్షణం విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. పల్లపు వెంకటపద్మావతి, బుజ్జిలు దీక్షలో పాల్గొన్నారు.

కొల్లిపరలో 29.4 మి.మీ వర్షం

కలెక్టరేట్: జిల్లాలో ఆదివారం ఉదయం నుంచి సోమవారం ఉదయం వరకు సగటున 6 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. అధికంగా కొల్లిపర మండలంలో 29.4 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు కాగా.. కాకుమాను 26.8, చేబ్రోలు 15.2, తెనాలి 7.4, గుంటూరు తూర్పు 6, ప్రత్తిపాడు 4.8, పెదనందిపాడు 3.8, గుంటూరు పశ్చిమ 3.2, దుగ్గిరాల 2.8, తాడికొండ 2.4, తుళ్లూరు 1.8, పొన్నూరు 1.6, వట్టిచెరుకూరు 1.6, ఫిరంగిపురం 1 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది.

వరద బాధితులకు దాతల చేయూత



చంద్రబాబుకు రూ.8 లక్షల చెక్కు అందిస్తున్న రాజధాని రైతులు, మహిళలు

ఈనాడు, అమరావతి, తుళ్లూరు, న్యూస్‌టుడే: వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయ, పునరావాస కార్యక్రమాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన పిలుపు మేరకు దాతలు పెద్దఎత్తున స్పందిస్తున్నారు. ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం నియోజకవర్గంలో తెదేపా కార్యకర్తలు, వివిధ సంస్థలు సేకరించిన రూ.30.85 లక్షల చెక్కును ఆ నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి ఎరిక్షన్‌బాబు, తదితరులు సోమవారం వెలగపూడి సచివాలయంలో చంద్రబాబుకు అందజేశారు. రాజధాని పరిధిలోని తుళ్లూరు గ్రామస్థులు రూ.8 లక్షల విరాళం ప్రకటించారు. ఈ మేరకు చంద్రబాబును కలిసి చెక్కు అందించారు. వీరితోపాటు మరికొందరు విరాళాలు ఇచ్చారు.

పేరు	విరాళం (రూ..)
విజయ్‌కుమార్	6 లక్షలు
ఆల్ ఇండియా బీఎస్ఎన్ఎల్	3.11 లక్షలు
పెన్షనర్స్ అసోసియేషన్ (ఏపీ సర్కిల్)	
ఎన్నారై టీడీపీ వింగ్(న్యూజిలాండ్)	2.70 లక్షలు
మల్లంపాటి శ్రీనివాసరావు	2.50 లక్షలు
లక్ష్మీ సుభాషిణి	లక్ష
వెలంగ సరంధ	లక్ష
మంచికలపూడి సుబ్బారావు	లక్ష
వెలంగ భాస్కర్	50 వేలు

మిర్చి విక్రయాలపై వర్షం ప్రభావం

మిర్చియార్డు, న్యూస్‌టుడే: మిర్చి క్రయవిక్రయాలపై వర్షం ప్రభావం చూపింది. విజయదశమి సందర్భంగా వరుసగా మూడు రోజుల పాటు యార్డుకు సెలవులు వచ్చినప్పటికీ సోమవారం తక్కువ సంఖ్యలో బస్తాలు వచ్చాయి. ఉదయం నుంచే చిరు జల్లులు పడుతుండడంతో సరకు తడుస్తుందని రైతులు శీతల గిడ్డంగుల్లో నుంచి వెలుపలకు తీసేందుకు ఆసక్తి కనబర్చలేదు. 24,413 బస్తాలు యార్డుకు తరలించారు. అందులో 21,793 బస్తాలు విక్రయాలు జరిగాయి. అమ్మకాలు ముగిసే సమయానికి యార్డులో 20,808 బస్తాలు నిల్వ ఉన్నాయి. నాన్ ఏసీ కామన్ వెరైటీ మిర్చి రకాల సగటు ధర రూ.8,500-16,000, నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ మిర్చి రకాల సగటు ధర రూ.9,000-18,600, తాలు మిర్చికి రూ.5,000-11,500, ఏసీ కామన్ వెరైటీ మిర్చి రకాల సగటు ధర రూ.8,500-16,500, ఏసీ స్పెషల్ వెరైటీ మిర్చి రకాల సగటు ధర రూ.10,000-18,600, తాలు మిర్చికి రూ.5,000-11,000 ధర లభించింది.

36 మందిపై బైండోవర్ కేసులు



గొల్లపాలెంలో పోలీస్ పహారా

గారపాడు (వట్టిచెరుకూరు), న్యూస్‌టుడే: వట్టిచెరుకూరు మండలంలోని గారపాడు, యామర్రు గ్రామాల ఎస్సీ కాలనీలలో తెదేపా, వైకాపా వర్గాలకు చెందిన మొత్తం 36 మందిపై సోమవారం బైండోవర్ కేసులు నమోదు అయ్యాయి. ఇక్కడ తరచూ ఇరువర్గాల మధ్య వివాదాలు నెలకొంటున్నాయి. పోలీసులు, రెవెన్యూ సిబ్బంది ఎప్పటికప్పుడు కౌన్సెలింగ్ ఇస్తున్నా ప్రయోజనం లేకుండా పోయింది. ఈ నేపథ్యంలో పరస్పర దాడులు జరగకుండా కట్టడిచేసేందుకు గుంటూరు ఆర్డీవో సమక్షంలో సీఐ రామానాయక్, ఎస్సై సుబ్బారావులు వేరువేరుగా సంప్రదింపులు జరిపి బైండోవర్ చేశారు.

గొల్లపాలెంలో 30 మందిపై..

ఫిరంగిపురం గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని గొల్లపాలెంలో పోలీస్ పహారా కొనసాగుతోంది. ఇటీవల గ్రామంలో రెండు వర్గాల మధ్య ఏర్పడిన వివాదం దృష్ట్యా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 30 మందిని బైండోవర్ చేసినట్లు పోలీసులు తెలిపారు. అతిక్రమించి గొడవలకు దిగితే రూ.3 లక్షలు ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంటుందని పోలీసులు చెప్పారు.

బ్రాయిలర్ ధరలు (కిలో ।కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 135, రిటైల్ ధర - 157, చికెన్ విత్‌స్కిన్ - 228, చికెన్ స్కిన్‌లెస్ - 259.
కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -135 రిటైల్ ధర 157 చికెన్ విత్ స్కిన్ - 228, చికెన్ స్కిన్‌లెస్ - 259.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 140, 149, 160 చికెన్ విత్ స్కిన్ - 268 చికెన్ స్కిన్‌లెస్ - 278.

నెక్ సూచించిన కోడిగ్రుడ్లు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 525 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.98/-.

గత పాలనలో గ్రామాల్లో కుంటుపడిన అభివృద్ధి

గుంటూరు నగరం: వైకాపా ఐదేళ్ల పాలనలో గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడిందని 14, 15వ ఆర్థిక సంఘం నిధులు సైతం దారి మళ్లించారని జనచైతన్య వేదిక అధ్యక్షుడు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రంలోని 13,326 పంచాయతీల్లో రూ.4,500 కోట్లతో 30 వేల పనులు కూటమి ప్రభుత్వం ప్రారంభించడాన్ని జనచైతన్య వేదిక స్వాగతిస్తుందన్నారు. ప్రతి పంచాయతీలో సిటిజన్ నాలెడ్జి బోర్డు ఏర్పాటుచేసి పంచాయతీ చేపట్టే, చేసిన పనుల వివరాలు ప్రజలు ముందుంచడం ద్వారా అవినీతికి ఆస్కారం లేకుండా చేశారన్నారు. పబ్లిక్, ప్రైవేటు వ్యక్తులు పాల్గొనడాన్ని(పీ4) పంచాయతీరాజ్ వ్యవస్థలో అమలు చేస్తే మంచి ఫలితాలు లభిస్తాయని తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతో గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన తెలిపారు.

మంగళగిరి

• మంగళగిరి • తాడికొండ • ప్రత్తిపాడు

ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభం

మంగళగిరి, న్యూస్‌టుడే: చెన్నై శంకర్ నేత్రాలయ కంటి వైద్యశాల, రాఘవరపు వసుంధర సోదరులు వాయినందనరావు, రామానుజరావు, రామకోటి సంయుక్తంగా ఈ నెల 20 వరకు నిర్వహించే కంటిపొర ఉచిత చికిత్స శిబిరం మంగళగిరిలో సోమవారం ప్రారంభమైంది. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు గాలిగోపురం సమీపంలో శ్రీలక్ష్మీనారాయణస్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించే ఈ శిబిరంలో కంటి శుక్లంతో బాధపడేవారికి శస్త్ర చికిత్సలతోపాటు కంటి అద్దాలు, మందులు ఉచితంగా అందజేస్తారని నిర్వాహకులు తెలిపారు.

చట్టాలతో మహిళలకు రక్షణ

దుగ్గిరాల, న్యూస్‌టుడే: మహిళలందరూ తమకు ఉన్న చట్టాలను ఉపయోగించుకోవాలని రిసోర్స్‌పర్సన్లు ఎ.ఝాన్సీ, రహమనీ అన్నారు. జాతీయ మహిళా కమిషన్, జాతీయ న్యాయ సేవాధికార సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో మహిళా న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చట్టాల గురించి, ప్రభుత్వం బాధిత మహిళకు ఏ విధంగా సహాయం అందిస్తుందో వివరించారు. అనంతరం న్యాయ సేవల ఉచిత హెల్ప్‌లైన్ నంబర్లు ఉన్న సంచులు అందజేశారు. ఎంపీడీవో కార్యాలయ ఏవో చంద్రమోహన్ ఉన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

మంగళగిరి: 80085 73111 ప్రత్తిపాడు: 99596 89564 తాడికొండ: 97053 99233

? అనంతవరప్పాడులో ఎస్సీ కాలనీకి వెళ్లే తారు రోడ్డు గుంతలమయంగా మారింది. **-సురేంద్ర, అనంతవరప్పాడు**

✔ రహదారి నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించాం. **-వెంకటరావు, సర్పంచి, అనంతవరప్పాడు**

? వెంకటపాలెం గ్రామంలో కాలువలు, రహదారుల వెంట చెత్త పేరుకుపోయింది. దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నాం. **- రామారావు, రైతు**

✔ కాలువల్లో చెత్త, వ్యర్థాలు వేయకుండా అవగాహన కల్పిస్తాం. చెత్త తరలింపునకు ట్రాక్టర్ ఏర్పాటు చేస్తాం. **-శివరామకృష్ణయ్య, పంచాయతీ కార్యదర్శి**

? మేడికొండూరు ప్రభుత్వ మద్యం దుకాణం సమీపంలో విద్యుత్తు స్తంభాలు పక్కకు ఒరిగాయి. కరెంట్ తీగలు కిందకు వేలాడుతున్నాయి. **- స్థానికులు**

✔ తక్షణమే సిబ్బందిని పంపించి పరిశీలిస్తాం. త్వరలో సరి చేస్తాం. **- పుల్లారెడ్డి, విద్యుత్తు శాఖ ఏఈ.**

– న్యూస్‌టుడే, వట్టిచెరుకూరు, మేడికొండూరు, తుళ్లూరు

బ్యాంకు సేవలపై అవగాహన

మేడికొండూరు, న్యూస్‌టుడే: మండలంలోని పేరేచర్లలో సోమవారం రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా సాకారంతో ఫిరంగిపురానికి చెందిన ల్యాంప్ సంస్థ ఆధ్వర్యంలో పొదుపు సంఘాల సభ్యులకు బ్యాంకు సేవలపై అవగాహన సదస్సు నిర్వహించారు. లావాదేవీల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఆ సంస్థ డైరెక్టర్ సాల్మన్‌ఫాల్, రీసోర్స్ పర్సన్లు వెంకటేశ్వరావు, షేక్ బాజి, సీసీ కరిముల్లా, యానిమేటర్లు, డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

దృష్టిసారిస్తేనే కొత్త రూపు

తుళ్లూరులో సమస్యల తిష్ఠ

తుళ్లూరు, న్యూస్‌టుడే:

రాజధాని గ్రామం తుళ్లూరులో ప్రధాన సమస్యలు పరిష్కరించాలని గ్రామస్థులు కోరుతున్నారు. సుమారు 11 వేల మంది జనాభా నివసిస్తున్న గ్రామంలో ప్రధానంగా రహదారులు, సీసీ రోడ్లు, సమస్యలు ఉన్నాయి. ఇటీవల జరిగిన గ్రామ సభల్లో వివిధ రకాల అభివృద్ధి పనులకు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో తీర్మానాలు చేశారు. రాజధాని గ్రామం కావడంతో పంచాయతీతో పాటు సీఆర్డీఏ నిధులతో అభివృద్ధి పనులు చేపట్టాల్సి ఉంది.

రహదారుల నిర్మాణం ఎప్పుడో..

గ్రామంలో తూర్పు వీధి రహదారిని సీసీ రోడ్డు, వాగులో పూడిక తీసి రక్షణ గోడలు ఏర్పాటు చేయాలి. గ్రామ సభలో తీర్మానం చేసిన సీసీ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణం చేయాల్సి ఉంది. లోతట్టుగా ఉన్న బీసీ, ఎస్సీ కాలనీలు. జిల్లా పరిషత్ హైస్కూల్‌కు వెళ్లే రోడ్డు నిర్మించాల్సి ఉంది.



అధ్వానంగా తూర్పు వీధి రోడ్డు

ఎప్పుడు కూలుతుందో..!



గ్రామంలో ఆంజనేయస్వామి ఆలయం వద్ద నిర్మించిన తాగు నీటి ట్యాంకు శిథిలావస్థకు చేరింది. సుమారు 1.50 లక్షల లీటర్ల సామర్థ్యం ఉన్న ట్యాంకును తొలగించి వేరే ప్రాంతంలో రూ. 50 లక్షలతో జలజీవన్ మిషన్ ప్రాజెక్ట్‌లో నిర్మించడానికి పంచాయతీ అధికారులు అంచనాలు తయారు చేసి ఉన్నతాధికారులకు పంపారు. ప్రభుత్వం నిధులు మంజూరు చేయాల్సి ఉంది.



వాగు తీరు ఇంతేనా..?

అనంతవరం గ్రామం కొండల నుంచి వచ్చే వాగు నీరు తుళ్లూరు మీదుగా ప్రవహించి కృష్ణానదిలో కలుస్తుంది. దీన్ని పేరమ్మ వాగు అని స్థానికంగా పిలుస్తారు. ప్రస్తుతం ముళ్ల చెట్లు, పిచ్చి మొక్కలతో వాగు పూడిపోయి అపరిశుభ్రంగా మారింది. వాగులో పూడిక తీసి ఆధునికీకరించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

మట్టి రోడ్లతో ఇక్కట్లు

తూర్పు వీధికి వెళ్లే మార్గంలో మట్టి రోడ్డుతో చాలా కాలం నుంచి ఇబ్బందులు పడుతున్నాం. వర్షాలు పడినప్పుడు నీరు రహదారిపైకి వస్తుంది. పంచాయతీ అధికారులు సీసీ రోడ్డు నిర్మించి కాలువలను అభివృద్ధి చేయాలి **-కామినేని తిరుమలయ్య, రైతు**

వెలుగుల్లేవు..

రాజధాని పనులు, ఇసుక వాహనాల కారణంగా తుళ్లూరు రహదారి రద్దీగా మారింది. ప్రధాన రహదారిపై డివైడర్ ఏర్పాటు చేసి విద్యుత్తు దీపాలు ఏర్పాటు చేసే పనులు నిలిచిపోయాయి. అదేవిధంగా తాగు నీటి పైపుల వాల్వులు రహదారిపై నుంచి పక్కకు మార్చాల్సిన అవసరం ఉంది.



అనుసంధాన మార్గాలు ఏర్పాటు చేయాలి

తుళ్లూరు గ్రామంతో పాటు మండల కేంద్రానికి అనుసంధానంగా ఉన్న రహదారుల నిర్మాణం చేపట్టాలి. గ్రామంలో పేరమ్మ వాగును అభివృద్ధి చేసి, సీసీ రోడ్లు, సైడు కాలువలు నిర్మాణం చేయాల్సి ఉంది. **-కాటా అప్పారావు, రైతు**

'ఆశ్రమం రోడ్డులో మద్యం దుకాణం వద్దు'

తాడేపల్లి, న్యూస్‌టుడే: స్థానిక ఆశ్రమం రోడ్డులో మద్యం దుకాణం ఏర్పాటుపై ఆయా ప్రాంతవాసులు అభ్యంతరం వ్యక్తంచేస్తూ సోమవారం రాత్రి ఆందోళనకు దిగారు. యజమాని మద్యం దుకాణం ఏర్పాటుకు సన్నాహాలు చేస్తుండగా స్థానికులు వద్దంటూ తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితుల్లో నివాసాల నడుమ మద్యం దుకాణం ఏర్పాటు చేయడానికి వీలులేదంటూ నినాదాలు చేశారు. సమీప ప్రాంత బహుళ అంతస్తులవాసులంతా అక్కడకు చేరుకుని ఆయా ఏర్పాట్లను అడ్డుకున్నారు. అధికారులు తమ విన్నపాన్ని పరిగణలోకి తీసుకుని దుకాణాన్ని ఇక్కడ నుంచి వేరే ప్రాంతానికి తరలించాలని డిమాండ్ చేశారు.

'పొట్టేల్'చిత్ర బృందం సందడి

గుంటూరు రూరల్, న్యూస్‌టుడే: సందేశాత్మక చిత్రాలు ప్రేక్షకాదరణతో పాటు అవార్డులు సాధిస్తాయని ఆర్వీఆర్ అండ్ జేసీ ఇంజినీరింగ్ కళాశాల అధ్యక్షుడు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ అన్నారు. ఈ నెల 25న విడుదల కానున్న 'పొట్టేల్' చిత్రం ప్రమోషన్‌లో భాగంగా చిత్ర బృందం సోమవారం కళాశాలను సందర్శించింది. చిత్ర హీరో, హీరోయిన్లు యువచంద్ర, అనన్య నాగళ్లను విద్యార్థులతో కలిసి సందడి చేశారు. కళాశాల సెక్రటరీ ఆర్ కోటేశ్వరరావు, డైరెక్టర్ రాయపాటి గోపాలకృష్ణ, డాక్టర్ కొండబోలు కృష్ణప్రసాద్, ప్రిన్సిపల్ కొల్లా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



హీరో, హీరోయిన్ల నృత్యం

చోరీలకు పాల్పడుతున్న నిందితుల అరెస్టు

తాడేపల్లి, న్యూస్‌టుడే: మహారాష్ట్ర ముంబయి ప్రాంతంలో చోరీలకు పాల్పడిన ఐదుగురు నిందితులను గుంటూరు జిల్లా తాడేపల్లిలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అక్కడి నుంచి వచ్చిన ప్రత్యేక పోలీసు బృందం సోమవారం తాడేపల్లి చేరుకుని.. స్థానిక పోలీసుల సహకారంతో ఉండవల్లిలో ముగ్గురు, తాడేపల్లిలో ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. వీరు పలు దుకాణాల్లో విలువైన చీరలు, బంగారం చోరీ కేసుల్లో నిందితులుగా ఉన్నారని, దాదాపు రూ.20 లక్షలు సొత్తును వీరు కాజేసినట్లు పోలీసులు తెలిపారు.


మద్యం దుకాణాలు చేజిక్కించుకున్న మహిళలు

తాడేపల్లి, న్యూస్‌టుడే: ఎక్సైజ్ నూతన విధానం ద్వారా నిర్వహించిన వేలంలో మహిళలు సైతం మద్యం దుకాణాలను చేజిక్కించుకున్నారు. మంగళగిరి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని 28 మద్యం దుకాణాలకు జరిగిన వేలంలో ఆరింటిని మహిళలు సొంతం చేసుకున్నారు. మంగళగిరి, తాడేపల్లి నగర పాలక సంస్థ పరిధిలో 19, తాడికొండ మండలంలో ఐదు, తుళ్లూరు మండలంలో నాలుగు దుకాణాలకు వేలం నిర్వహించారు. ఇందులో మహిళలు కూడా తమదైన శైలిలో మద్యం దుకాణాలు వేలంలో దక్కించుకున్నారు.

నిబంధనలు తప్పనిసరి..

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: ప్రభుత్వ నిబంధనల మేరకు లైసెన్సు దారులు మద్యం దుకాణాన్ని ఏర్పాటు చేయాలని ప్రత్తిపాడు ఎక్సైజ్ సీఐ వై.అశోక్ కుమార్ చెప్పారు. పాఠశాల, కళాశాల, ఆలయాలకు, జాతీయ రహదారులకు 100 మీటర్ల దూరంలో ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఏ మండలంలో లైసెన్సు దక్కించుకున్నారో..ఆ మండల పరిధిలో ఎక్కడైనా దుకాణం ఏర్పాటు చేసుకునే అవకాశం ఉందని చెప్పారు. ప్రత్తిపాడు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని ప్రత్తిపాడు, వట్టిచెరుకూరు, చేబ్రోలు మండలాల్లో 13 దుకాణాలకు టెండర్ల ప్రక్రియలో 350 దరఖాస్తులు రాగా, సోమవారం లాటరీ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేశామని సీఐ పేర్కొన్నారు.

సీఎంను కలిసిన తెదేపా నాయకులు



ముఖ్యమంత్రి చంద్రబాబుతో నాయకులు

చమళ్లమూడి(వట్టిచెరుకూరు), న్యూస్‌టుడే: చమళ్లమూడి గ్రామానికి చెందిన తెదేపా నాయకులు సోమవారం ఉండవల్లి నివాసంలో సీఎం చంద్రబాబును కలిశారు. గ్రామంలో నిర్మాణంలో ఉన్న రామాలయ నిర్మాణ పురోగతి, అభివృద్ధి కార్యక్రమాలను ఆయనకు వివరించారు. నాయకులు యడ్లపల్లి వాణి, అరికపూడి రమణారావు, సీతారామయ్య, ఎన్ఆర్ఐ ధరణేష్‌చౌదరి తదితరులు పాల్గొన్నారు.

ఎడతెరిపి లేని వర్షం

పెదనందిపాడు, న్యూస్‌టుడే: పెదనందిపాడు ప్రాంతంలో ఆదివారం రాత్రి నుంచి ఎడతెరపి లేకుండా వర్షం కురుస్తున్నందున పల్లపు ప్రాంత ఇళ్లల్లో నీరు చేరింది. పత్తి, మిర్చి పైరు పొలాల్లో వర్షపు నీరు నిలవడంతో పంట పొలాలు దెబ్బతింటాయని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. గ్రామాల్లోని పలు రహదారులు నీట మునిగాయి. భారీ వర్షం కురుస్తున్నందున తమ కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ శంకరబాబు తెలిపారు. 9966331160 నంబర్‌కు ఫోన్ చేసి సమస్యలు తెలపవచ్చని ఆయన పేర్కొన్నారు

కంట్రోల్ రూమ్ ఏర్పాటు.. మంగళగిరి, న్యూస్‌టుడే: వాయుగుండం ప్రభావంతో రెండుమూడు రోజుల్లో జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున మంగళగిరి, తాడేపల్లి ప్రాంతంలోని లోతట్టు ప్రాంతవాసులు అప్రమత్తంగా ఉండాలని నగరపాలక కమిషనర్ అలీంబాషా తెలిపారు. ఎక్కడైనా ఏదైనా సమస్య వర్షాలు కారణంగా ఉత్పన్నమైతే మంగళగిరిలో ఏర్పాటు చేసిన కంట్రోల్‌రూమ్‌కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు. 70939 12653, 08645-295193 ఫోన్ నంబర్లకు సమాచారం అందించాలన్నారు. శిథిలావస్థలో ఉన్న గోడలు, భవనాలు, భారీ చెట్లు కూలిపోయే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కొండప్రాంతవాసులు తమ వివరాలను సమీపంలోని సచివాలయాల్లో, లేదా నగరపాలక కార్యాలయంలో తెలియజేయాలని కోరారు.

కూటమి పాలన అభివృద్ధి, సంక్షేమానికి చిరునామా

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: ప్రత్తిపాడులో ఆర్థిక పారిశ్రామిక జోన్‌ను త్వరలో ఏర్పాటు చేయనున్నామని ప్రత్తిపాడు ఎమ్మెల్యే డాక్టరు బూర్ల రామాంజనేయులు చెప్పారు. 'పల్లె పండుగ' కార్యక్రమంలో భాగంగా ప్రత్తిపాడు మండలంలో తిక్కిరెడ్డిపాలెం, రావిపాటివారిపాలెం, గనికపూడి గ్రామాల్లో ఉపాధి హామీ నిధులు రూ.38 లక్షల వ్యయంతో నిర్మించనున్న అభివృద్ధి పనులకు సోమవారం కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. జోరు వానలోనూ గొడుగులు వేసుకుని భూమి పూజ చేశారు. గనికపూడిలో జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడారు. కూటమి పాలన అభివృద్ధి, సంక్షేమానికి చిరునామా అని అన్నారు. నడింపాలెంలో మంజూరైన ఈఎస్ఐ వైద్యశాలకు శంకుస్థాపన చేయనున్నామని, మార్కెట్ యార్డును బలోపేతం చేస్తామని ప్రకటించారు. వక్ఫ్‌బోర్డు భూమిలో గత ప్రభుత్వం నిర్మించిన భవనాలకు ఇప్పుడు వక్ఫ్‌బోర్డుకు డబ్బులు చెల్లించాల్సి వచ్చిందని, తన వంతుగా రూ.25వేలు ఇస్తానని ఎమ్మెల్యే చెప్పారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ సమన్వయకర్త కొర్రపాటి నాగేశ్వరరావు, డ్వామా పీడీ వి.శంకర్, సర్పంచులు మాకినేని జగన్ మోహన్‌రావు, మహమ్మద్, ఎంపీటీసీ సభ్యులు కొర్రపాటి మధు, ఎంపీడీవో కె.శివపార్వతి, పీఆర్ డీఈ భానుప్రకాశ్, ఏఈ రాంబాబు, తెదేపా మండల అధ్యక్షుడు శివరామ ప్రసాద్, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



గనికపూడి: సీసీ రోడ్డు శంకుస్థాపనలో ఎమ్మెల్యే రామాంజనేయులు, నాయకులు

ప్రగతి పథంలో గ్రామాలు: ఎమ్మెల్యే తెనాలి

తాడికొండ, న్యూస్‌టుడే: రాష్ట్రంలో వైకాపా విధ్వంస పాలన అంతమొంది తెదేపా అధికారంలోకి వచ్చాక పల్లెలు అభివృద్ధి బాట పడుతున్నాయని తాడికొండ ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమాన్ని మొదటి రోజు తాడికొండ మండలం కంతేరు గ్రామంలో ఏర్పాటు చేశారు. జమ్మిచెట్టు సెంటర్ వద్ద కొబ్బరికాయ కొట్టి ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలను ప్రారంభించారు. అనంతరం తెదేపా నాయకులు వాసిరెడ్డి జయరామయ్యతో కలిసి పూజా కార్యక్రమాలలో పాల్గొని ఎమ్మెల్యే సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించి విద్యార్థుల తరగతి గదులను పరిశీలించారు. పొన్నెకల్లు, దామరపల్లి, ఫణిదరం గ్రామాలలో పల్లె పండుగ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎంపీడీవో సమతావాణి, ఇన్‌ఛార్జి డిప్యూటీ తహశీల్దారు సయ్యద్ నల్లా, మండల పార్టీ అధ్యక్షుడు తలశిల ప్రసన్న కుమార్, మాజీ మార్కెట్ యార్డు ఛైర్మన్ గుంటుపల్లి మధుసూదనరావు, నాయకులు కంచెర్ల శివరామయ్య, యడ్లపల్లి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.



కంతేరులో భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్

చంద్రబాబుతోనే సమగ్రాభివృద్ధి

పెదకొండూరు(దుగ్గిరాల), న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం అభివృద్ధికి చిరునామాగా నిలుస్తోందని ఎంపీపీ షేక్ జబీన్ అన్నారు. ఎంపీడీవో శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సోమవారం గొడవర్రు, పెదకొండూరు, వీర్లపాలెం గ్రామాల్లో సర్పంచులు విశ్వనాథపల్లి ఉమాదేవి, మేదర సౌజన్య, బొల్ల శ్రీనివాసరెడ్డిల అధ్యక్షతన పల్లెపండుగ-పంచాయతీ వారోత్సవాలు జరిగాయి. తెదేపా, జనసేన పార్టీల మండల అధ్యక్షులు కేసంనేని శ్రీఅనిత, పసుపులేటి శ్రీనివాసరావు, జిల్లా పంచాయతీ అధికారి సాయికుమార్ తదితరులు మాట్లాడారు. తొలుత మూడు గ్రామాల్లో కలిపి రూ.86.06 లక్షల రోడ్లు, ఇతర అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డీపీవో సాయికుమార్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా రూ. 4500 కోట్లతో 30 వేల పనులు జరుగుతున్నాయన్నారు. సీసీరోడ్లు, తారురోడ్లు, గోకులాలు వంటివి ఉన్నాయన్నారు. ఎంపీటీసీ సభ్యుడు విశ్వనాథపల్లి శివకుమార్, తోట పిచ్చయ్య, కుంపటి వెంకటరత్నం, కొండలు తదితరులున్నారు.



గొడవర్రులో ఎంపీపీ, ప్రజాప్రతినిధులు, అధికారులు

బాధ్యతల స్వీకరణ

కాకుమాను, న్యూస్‌టుడే: కాకుమాను మండలం పంచాయతీరాజ్ ఏఈగా రవీంద్రరెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గుంటూరు పీఆర్ స్పెషల్ నుంచి బదిలీపై ఆయన ఇక్కడకు వచ్చారు. గతంలో ఏఈ పీఆర్ ఆనందరావు దాదాపు ఏడేళ్ల పాటు విధులు నిర్వహించి బదిలీపై వెళ్లారు.

◆మండల వెలుగు కార్యాలయం ఏపీఎంగా సుజాత బాధ్యతలు చేపట్టారు. డ్వాక్రా సంఘాలకు ప్రభుత్వ లక్ష్యం మేరకు రుణాలు మంజూరు చేయించేలా చర్యలు తీసుకుంటానని ఆమె చెప్పారు.

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: ప్రత్తిపాడు ఈవోపీఆర్డీగా జీ.రవికుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీల్లో భాగంగా పల్నాడు జిల్లా వినుకొండ నియోజకవర్గం నూజెండ్ల మండలం నుంచి ప్రత్తిపాడు వచ్చారు. పంచాయతీ కార్యదర్శులు స్వాగతం పలికి పుష్పగుచ్ఛాలు అందించారు.

పవర్ లిఫ్టింగ్‌లో ప్రతిభ

తాడేపల్లి, న్యూస్‌టుడే: దక్షిణాఫ్రికాలో ఈనెల 4వ తేదీ నుంచి 13 వరకు జరిగిన కామన్ వెల్త్ క్రీడల్లో పవర్ లిఫ్టింగ్‌లో ఇండియా తరపున పాల్గొని అత్యంత ప్రతిభ కనబరచిన కేఎల్‌యూ విద్యార్థిని జ్ఞానదివ్యను సోమవారం పలువురు ఆచార్యులు అభినందించారు. ఈ మేరకు జ్ఞానదివ్య నాలుగు కాంస్య పతకాలను సాధించినట్లు ప్రొవైస్ ఛాన్సలర్ డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్ తెలిపారు.



జ్ఞానదివ్యను అభినందిస్తున్న ప్రొవీసీ డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్, డీన్ కేఆర్ఎస్ ప్రసాద్

మల్టీడే క్రికెట్ మ్యాచ్‌కు ఎంపిక

మంగళగిరి,న్యూస్‌టుడే: బెంగుళూరులో ఈ నెల 17 నుంచి జరగనున్న అండర్-25 మెన్ మల్టీడే క్రికెట్ మ్యాచ్‌లో మంగళగిరికి చెందిన కడియం పవన్‌సాయి రాహుల్ ఎంపికయ్యారు. 16 మంది ఉన్న టీమ్‌లో ఆయనకు అవకాశం లభించింది. సపోర్టు క్రీడాకారులుగా మరో ఐదుగురిని ఏసీఏ ఎంపిక చేసింది.



పవన్‌సాయి రాహుల్

భక్తిశ్రద్ధలతో గ్యార్మీ పండుగ

దుగ్గిరాల, న్యూస్‌టుడే: గ్యార్మీ పండగ సందర్భంగా స్థానిక అలీనగర్‌లో జెండాను అన్ని వీధుల్లో ప్రదర్శనగా తీసుకువచ్చారు. తమ వీధుల్లోకి వచ్చిన జెండాకు ప్రణమిల్లిన ముస్లిం సోదరులు టెంకాయలు కొట్టారు. అధిక సంఖ్యలో యువత పాల్గొన్నారు.

వాసవీ అమ్మవారికి పూజలు


దుగ్గిరాల, న్యూస్‌టుడే: స్థానిక కన్యకాపరమేశ్వరి సత్రం వద్ద వాసవీ అమ్మవారి అగ్నిగుండ ప్రవేశాన్ని పురస్కరించుకుని సోమవారం రాత్రి ఆర్యవైశ్య సంఘీయులు ప్రత్యేక పూజలు, భజనలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వాహనం ఢీకొని ఒకరి మృతి

గుంటూరు రూరల్, న్యూస్‌టుడే: గుర్తు తెలియని వాహనం ఢీకొట్టి వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం వెలుగుచూసింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. రూరల్ మండలం పొత్తూరు గ్రామ సమీపంలో సుమారు 55 సంవత్సరాల గుర్తు తెలియని వ్యక్తి జాతీయ రహదారి దాటుతున్న సమయంలో వాహనం ఢీకొంది. తీవ్ర గాయాలపాలైన అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. నల్లపాడు పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని జీజీహెచ్‌కు తరలించారు. మృతుడి వివరాలు తెలియరాలేదు.

దౌర్జన్యం చేశారు.. రక్షణ కల్పించండి

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: ఆస్తి వివాదాల నేపథ్యంలో ప్రత్యర్థి 30 మందితో పాటు పొక్లెయిన్‌తో ఇంటి పైకి వచ్చి దౌర్జన్యం చేశారని, వారి బారి నుంచి ప్రాణ రక్షణ కల్పించాలంటూ పసికందుతోసహా బాలింతరాలు ఆమె తల్లిదండ్రులు, సోదరి సోమవారం ఎస్పీ కార్యాలయానికి వచ్చారు. వారి ఫిర్యాదు స్వీకరించిన అధికారులు రక్షణ కల్పించాలని ఆదేశించారు. బాధితులు విలేఖరులతో మాట్లాడారు. మంగళగిరికి చెందిన యలమంచి రాజశేఖర్ విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు. తల్లిదండ్రుల ద్వారా సంక్రమించిన ఆస్తుల విషయంలో బంధువు మాపై బెదిరింపులు దిగుతున్నాడు. పెద్దకుమార్తె పూజిత రెండు నెలల కిందట బాబుకు జన్మనిచ్చింది. పచ్చిబాలింతరాలు. రెండవ కుమార్తె రేణుతేజశ్వినికి ఈ నెల 20న వివాహం. వారం రోజుల కిందట ఆ బంధువు ఇంటిపైకి 30 మందిని తీసుకువచ్చి దౌర్జన్యం చేశాడు. ఇంటిని కూల్చేస్తానని పొక్లెయిన్ తీసుకువచ్చాడు. నా కుమార్తెలిద్దరు అడ్డు వెళ్లడంతో వారిపై దాడిచేశారు. ఆస్తులు విషయం నాయస్థానంలో ద్వారా పరిష్కరించుకుందామని చెబుతున్నా మాపై దౌర్జన్యం చేస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. వారి బారి నుంచి రక్షణ కల్పించాలని కోరాం' రాజశేఖర్ తెలిపారు.



ఎస్పీ కార్యాలయం వద్ద బాధితులు

పల్లెల్లో ఉపాధి బాటలు

కార్మికులకు కూటమి ప్రభుత్వం అండ

తుళ్లూరు, న్యూస్‌టుడే:

వైకాపా ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో ఉపాధి హామీకి అరకొరగా నిధులు కేటాయించి చేతులు దులుపుకుంది. తాడికొండ నియోజకవర్గంలో పనులు లేక పేదలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అమరావతి నిర్మాణం నిలిచిపోవటంతో రాజధాని ప్రాంతంలో స్థానిక కార్మికులకు ఉపాధి లేక పస్తులుండాల్సిన పరిస్థితులను గత ప్రభుత్వం కల్పించింది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత నియోజకవర్గానికి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధిహామీ పథకానికి భారీగా నిధులు కేటాయించింది. పని కావాల్సిన వారందరికీ జాబ్ కార్డులు మంజూరు చేసి ఉపాధి చూపుతోంది. నియోజకవర్గంలోని తుళ్లూరు, తాడికొండ, మేడికొండూరు, ఫిరంగిపురం మండలాల్లోని గ్రామాల్లో సీసీ రహదారులు, భవన నిర్మాణాలు, మురుగు కాలువలు, మొక్కలు నాటడం, సామగ్రి కొనుగోలు, చెరువుల్లో పూడిక తీయటం వంటి పనులకు ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసింది.



అనంతవరంలో ఏర్పాటు చేసిన రాజధాని నర్సరీ



అనంతవరంలో ఉపాధి పనులు చేస్తున్న కార్మికులు

నిధుల కేటాయింపు ఇలా..

★ **రూ. 5 కోట్లు:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి గాను మేడికొండూరు మండలానికి పనిదినాల కోసం రూ.3.25 కోట్లు, భవన నిర్మాణాలు, సామగ్రి కొనుగోలు, రహదారుల నిర్మాణాలకు రూ.1.66 కోట్లు నిధులు చొప్పున ప్రభుత్వం మంజూరు చేసింది.

★ **రూ.9.28 కోట్లు:** ఫిరంగిపురం మండలంలో కార్మికుల పనిదినాల వేతనాల కోసం రూ.8 కోట్లు, పరిసరాలు, భవన నిర్మాణ పనులకు రూ.1.28 కోట్లు నిధులు మంజూరయ్యాయి.

★ **రూ. 2 కోట్లు:** తుళ్లూరు మండలంలో 19 గ్రామ పంచాయతీల్లో 5254 జాబ్ కార్డులు, 7811 మంది కార్మికులు ఉన్నారు. పని దినాలు, భవన నిర్మాణాలు, రహదారులు, కాలువలు తవ్వడం, మొక్కలు నాటడం, సామగ్రి కొనుగోలకు సంబంధించి సుమారు రూ.2 కోట్ల నిధులను మంజూరు చేశారు.

నర్సరీలతో మరింత మేలు..

బ్లూ, గ్రీన్ సిటీగా అమరావతిని ఏర్పాటు చేయాలని గతంలో తెదేపా ప్రభుత్వం రాజధాని మాస్టర్ ప్లాన్‌ను రూపొందించింది. రాజధానిలో పచ్చదనం పెంపొందించేందుకు 2014-2019 మధ్య కాలంలో తెదేపా ప్రభుత్వం అనంతవరం, నెక్కల్లు, బోరుపాలెం, రాయపూడి, శాఖమూరు, వెంకటపాలెం తదితర గ్రామాల్లో మొక్కల పెంపకం కోసం నర్సరీలను ఏర్పాటు చేసింది. రాజధాని ప్రాంతంలోని వ్యవసాయ కార్మికులు పెద్ద సంఖ్యలో ఈ నర్సరీల్లో పనులకు వెళ్లి ఉపాధి పొందారు. వైకాపా ప్రభుత్వం ఏర్పడిన తరువాత నర్సరీలను గాలికొదిలేయటంతో పనులు లేక కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం తిరిగి నర్సరీల పనులను ప్రారంభించి ఉపాధి కల్పించాలని స్థానిక కార్మికులు కోరుతున్నారు.

తెనాలి

• తెనాలి • పొన్నూరు

వీసీలుగా బీసీలకు అవకాశం కల్పించాలి

ఏ.ఎన్.యు, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని ప్రభుత్వ విశ్వ విద్యాలయాల్లో ఉపకులపతుల పోస్టుల్లో బీసీలకు ప్రాధాన్యం ఇవ్వాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు విజ్ఞప్తి చేశారు. 17 వీసీలలో కనీసం 8 మందిక్కైనా బీసీలకు అవకాశం కల్పించాలన్నారు. సీఎం చంద్రబాబు అన్నివర్గాలకు సమ ప్రాధాన్యం ఇస్తున్నారని తెలిపారు. జనాభా దామాషా ప్రకారం పదవులు ఇవ్వాలని కోరారు. విశ్వవిద్యాలయాలలోని రెక్టార్, రిజిస్ట్రార్, ఇతర నామినేటెడ్, పాలక మండలి సభ్యుల నియామకంలోనూ కనీసం 35శాతం వాటా బీసీలకు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. బీసీల బ్యాక్ లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు.

పిల్లలకు అనుమతిపై ఆందోళన

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: యు/ఎ ధ్రువ పత్రం లభించిన సినిమాలను పిల్లలు, తల్లిదండ్రుల పర్యవేక్షణలో చూడొచ్చని కేంద్ర ఫిలిం సెన్సార్ బోర్డు పేర్కొనడంపై మా ఏపీ వ్యవస్థాపక అధ్యక్షుడు దిలీప్‌రాజా ఆందోళన వ్యక్తం చేశారు. ఆయన సోమవారం తెనాలిలో మాట్లాడారు. ఇదే అంశంపై సెన్సార్ బోర్డుకు కాగ్ గతంలో ఒక సారి తప్పు పట్టినట్లు ఆయన పేర్కొన్నారు. తాజాగా 18 ఏళ్ల లోపు పిల్లలు చూసేందుకు అనుమతించడం వల్ల ప్రభావం తీవ్రంగా ఉంటుందన్నారు. పిల్లల్లో లైంగిక అత్యాచార నిరోధక చట్టం ప్రకారం సెన్సార్ బోర్డుపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ప్రజా ప్రయోజనాల వ్యాజ్యం వేయనున్నట్లు న్యాయవాది తాడిబోయిన శ్రీనివాసరావు పేర్కొన్నారు. నటుడు మిలటరీ ప్రసాద్ పాల్గొన్నారు.



అధ్వాన రహదారి



నాడు ఆవిష్కరించిన శిలాఫలకం

శంకుస్థాపన చేశారు.. పనులు మరిచారు

న్యూస్‌టుడే, పొన్నూరు

గత వైకాపా పాలనలో రహదారి నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేశామని ఆర్భాటంగా శంకుస్థాపన చేసి వదిలేశారు. మండలంలోని మాచవరం బీసీ కాలనీలో రహదారి అధ్వానంగా ఉంది. ఆ మార్గంలో రాకపోకలు నిర్వహించడానికి స్థానికులు నానా ఇబ్బందులు పడుతున్నారు. స్థానికుల కోరిక మేరకు అప్పటి వైకాపా నేతలు నూతన సిమెంటు రహదారి నిర్మాణ పనులకు రూ.23 లక్షలు నిధులు మంజూరు చేసినట్లు ప్రకటించారు. అప్పటి ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య రహదారి నిర్మాణ పనులకు గత ఏడాది ఆగస్టు 23న శంకుస్థాపన చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. రోజులు గడిచినా పనుల్లో పురోగతి లేదు. టెండర్లు దక్కించుకున్న గుత్తేదారుడు పనులు నిర్వహించడానికి ముందుకు రాకపోవడంతో నిధులు మంజూరు కాగితాలకే పరిమితమైంది. కూటమి ప్రభుత్వమైనా జోక్యం చేసుకుని సిమెంటు రహదారి నిర్మాణ పనులు చేపట్టేలా తగు చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంత వాసులు డిమాండ్ చేస్తున్నారు.

రామలింగేశ్వరపేట.. సమస్యల మేట

తెనాలి (కొత్తపేట), న్యూస్‌టుడే

కవులు, కళాకారులు, విద్వాంసులకు నిలయమైన తెనాలి రామలింగేశ్వరపేట వాసులను పారిశుద్ధ్యం, వీధి కుక్కలు, పందుల సమస్యలు పట్టిపీడిస్తున్నాయి. మురుగు కాలువల్లో వ్యర్థాలు ముందుకు కదలక దోమలకు నిలయంగా మారాయి. పెద్ద సంఖ్యలో ఉన్న వీధి కుక్కలు పాదచారులు, వాహన చోదకుల వెంటపడి వేధిస్తున్నాయి. చికెన్ దుకాణాల వద్ద ఇవి ఎక్కువగా సంచరిస్తున్నాయి. వీటికి క్రమం తప్పకుండా సంతాన నిరోధక శస్త్ర చికిత్స చేయకపోవడంతో పెరిగిపోతున్నాయని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. రోడ్ల వెంట చెత్త వేయడంతో పందులు చేరి చెల్లాచెదురు చేస్తున్నాయి. మున్సిపల్ ఎలిమెంటరీ పాఠశాల వెనుక ఉన్న మురుగు కాలువ గట్టు పందులకు ఆవాస కేంద్రంగా మారింది. వార్డుల్లో ఇళ్ల ముందు ఆక్రమణలతో కాలువలు కుంచించుకు పోయి మురుగు ముందుకు కదలడం లేదని, వాటిని తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. బహుళ అంతస్తుల భవన సముదాయల నిర్మాణదారులు వ్యర్థాలను రోడ్ల పైన పోసి తొలగించకపోవడంతో తీవ్ర అసౌకర్యంగా ఉందని వాపోతున్నారు. వీధి దీపాలు వెలగడంలేదని ఫిర్యాదు చేసినా వెంటనే స్పందించడం లేదని, చీకట్లలో రాకపోకలకు ఇబ్బందిగా ఉందని పేర్కొన్నారు. ఖాళీ స్థలాలు, శిథిల భవనాల ప్రాంగణాలు చిట్టడవుల్లా తయారయ్యాయి. వీటిల్లో విషసర్పాలు చేరుతున్నాయని స్థానికులు భయాందోళన చెందుతున్నారు.



మున్సిపల్ స్కూల్ వెనుక పందుల సంచారం

వీధి దీపాలు వెలగడం లేదు



వీధి దీపాలు వెలగక చీకటిగా ఉంటుంది. ఖాళీ, శిథిల భవన స్థలాల్లో పిచ్చి మొక్కలు పెరిగి విషపురుగులు చేరాయి. ఇవి రోడ్ల పైకి రావడంతో భయమేస్తోంది. యజమానులకు చెప్పి వాటిని బాగు చేయించి సమస్య నివారించాలి. **-కిషోర్, ప్రైవేటు ఉద్యోగి, పనాలవారి వీధి, రామలింగేశ్వరపేట**

ఆర్టీసీ స్థలం వినియోగంలోకి వచ్చేనా?

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: పట్టణ రామలింగేశ్వరపేటలోని ఆర్టీసీ డిపో స్థలం సంవత్సరాలుగా నిరుపయోగంగా పడి ఉంది. సుమారు 3.82 ఎకరాల ఈ స్థల పర్యవేక్షణ లేకపోవడంతో పిచ్చిచెట్లతో నిండి అడవి మాదిరిగా మారింది. వాన, ఇతర మార్గాల ద్వారా చేరిన నీరు వెలుపలికిపోయే మార్గం లేకపోవడంతో అక్కడే మురుగు చెరువులా తయారయ్యింది. ఈ తీరు వల్ల స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పందులు, పాములు, దోమలకు ఆవాసంగా మారి, అవన్నీ సమీపంలోని నివాసాల్లోకి వస్తూ స్థానికులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. పట్టణంలోని విలువైన ఈ స్థలాన్ని సద్వినియోగం చేసుకుంటే ఆర్టీసీకి ఆదాయం కూడా వస్తుంది. ఈ సమస్యను తెనాలి ఆర్టీసీ డిపో మేనేజర్ రాజశేఖర్ దృష్టికి తీసుకెళ్లగా స్థలాన్ని లీజుకు ఇవ్వటానికి బహిరంగ టెండరు పిలిచి ఉన్నామని, త్వరలోనే బాగు చేయిస్తామన్నారు.



చెరువులా మారి పిచ్చి మొక్కలతో నిండిన స్థలం..

రైతులు భాగస్వాములు కావాలి

పొన్నూరు, న్యూస్‌టుడే: సాగునీటి సంఘ ఎన్నికల్లో రైతులు భాగస్వాములు కావాలని పొన్నూరు మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ మాదాల వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. స్థానిక తెదేపా కార్యాలయంలో సోమవారం రైతుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 16వ తేదీన ఎన్నికల నోటీఫికేషన్ విడుదల చేస్తారని, నవంబరు 14వ తేదీ లోపు కమిటీలను ఏర్పాటు చేయాలని కూటమి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని వెల్లడించారు. రైతులు ఓటు హక్కు పొందాలని సూచించారు.



మాట్లాడుతున్న మాదాల వెంకటేశ్వర్లు

మల్టీడే క్రికెట్ మ్యాచ్‌కు ఎంపిక

మంగళగిరి,న్యూస్‌టుడే: బెంగుళూరులో ఈ నెల 17 నుంచి జరగనున్న అండర్-25 మెన్ మల్టీడే క్రికెట్ మ్యాచ్‌లో మంగళగిరికి చెందిన కడియం పవన్‌సాయి రాహుల్ ఎంపికయ్యారు. 16 మంది ఉన్న టీమ్‌లో ఆయనకు అవకాశం లభించింది. సపోర్టు క్రీడాకారులుగా మరో ఐదుగురిని ఏసీఏ ఎంపిక చేసింది.

పవర్ లిఫ్టింగ్‌లో ప్రతిభ

తాడేపల్లి, న్యూస్‌టుడే: దక్షిణాఫ్రికాలో ఈనెల 4వ తేదీ నుంచి 13 వరకు జరిగిన కామన్ వెల్త్ క్రీడల్లో పవర్ లిఫ్టింగ్‌లో ఇండియా తరపున పాల్గొని అత్యంత ప్రతిభ కనబరచిన కేఎల్‌యూ విద్యార్థిని జ్ఞానదివ్యను సోమవారం పలువురు ఆచార్యులు అభినందించారు. ఈ మేరకు జ్ఞానదివ్య నాలుగు కాంస్య పతకాలను సాధించినట్లు ప్రొవైస్ ఛాన్సలర్ డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్ తెలిపారు.



జ్ఞానదివ్యను అభినందిస్తున్న ప్రొవీసీ డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్, డీన్ కేఆర్ఎస్ ప్రసాద్

మీ కోసంలో అర్జీలు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: తెనాలి సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యలు, పరిష్కారాల కార్యక్రమం మీ కోసంలో ఆరు అర్జీలు వచ్చాయి. ఇళ్ల స్థలం, ప్రమాదకరంగా విద్యుత్తు తీగ, పొదుపు సంఘ బ్యాంకు లావాదేవీ, పంట నష్టపరిహారం అందలేదని తదితర అర్జీలను ఇన్‌ఛార్జి ఏవో సధాకిరణ్మయి అందుకున్నారు. తన కార్యాలయంలో సర్వే తదితర అంశాలపై నాలుగు అర్జీలు వచ్చాయని తహసీల్దార్ గోపాలకృష్ణ తెలిపారు.

అసౌకర్యాన్ని నివారించండి

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: కొత్తపేట భీమిలింగంవారి వీధిలో పెట్టిన చిరువ్యాపారుల బండ్లతో రాకపోకలకు తీవ్ర అసౌకర్యంగా ఉందని, వీటిని తీయించి ట్రాఫిక్ రద్దీ లేకుండా చూడాలని స్థానిక వాసి కిషోర్ మున్సిపల్ కమిషనర్‌ను కోరారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా పిర్యాధుల కార్యక్రమంలో కమిషనర్ అర్జీ స్వీకరించారు.

‘పొట్టేల్’ చిత్ర బృందం సందడి



మాట్లాడుతున్న హీరో యువచంద్రకృష్ణ

పెదకాకాని, న్యూస్‌టుడే: నంబూరులోని వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (వీవీఐటీ) కళాశాలలో సోమవారం ‘పొట్టేల్’ చిత్ర బృందం సందడి చేసింది. యువచంద్రకృష్ణ, అనన్య నాగళ్ల జంటగా, సాహిత్ మోత్కూరి దర్శకత్వంలో ఈ చిత్రం రూపొందింది. చిత్ర ప్రచారంలో భాగంగా హీరో యువచంద్రకృష్ణ, హీరోయిన్ అనన్య నాగళ్ల, నటుడు నోయల్, దర్శకుడు సాహిత్ మోత్కూరి వీవీఐటీ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా హీరో మాట్లాడుతూ పిల్లల చదువు కోసం తల్లిదండ్రులు పడే కష్టమే ఇతివృత్తంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించినట్లు చెప్పారు. యువతను అలరించే అన్ని అంశాలు ఇందులో ఉన్నయన్నారు. హీరోహీరోయిన్ చిత్రాన్ని విద్యార్థిని గాయత్రి స్వయంగా గీసి వారికి అందజేశారు.

సంగీత విభావరిలో గాయకులకు ఆహ్వానం

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: వార్షిక సంగీత విభావరిని తెనాలి రామకృష్ణ కళాక్షేత్రంలో నిర్వహించనున్నట్లు సంకీర్తన సంస్థ అధ్యక్షుడు డాక్టర్ కె.పురుషోత్తమరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో అన్నమయ్య కీర్తనలు పాడటానికి శాస్త్రీయ సంగీతంలో ప్రవేశ అనుభవం కలిగిన, 30 ఏళ్ల లోపు గాయనీ గాయకులను ఆహ్వానిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. రెండు కీర్తనల పల్లవి, చరణం పాడి ఈనెల 17వ తేదీలోపు 09849807635 నంబరుకు వాట్సప్ పంపించాలని కోరారు.

కూచిపూడి నృత్య కళాకారిణులకు అభినందన

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈనెల 12న తిరుమలలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో తెనాలికి చెందిన నృత్య గురువు ఆరాధ్యుల తేజస్వి ప్రఖ్య శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన నిర్వహించింది. నృత్య గురువు, కళాకారిణులను తితిదే అన్నమాచార్య ప్రాజెక్టు అధికారులు అభినందించి, ప్రశంసించారు.

మద్యం దుకాణాల కేటాయింపు పూర్తి

తెనాలి టౌన్: తెనాలి ఆబ్కారీ సర్కిల్ పరిధిలో మద్యం దుకాణాల కేటాయింపు ప్రశాంతంగా, పారదర్శకంగా ముగిసిందని సీఐ వెంకటాచలం సోమవారం తెలిపారు. సర్కిల్ పరిధిలోని తెనాలి పట్టణం, మండలం, కొల్లిపర, దుగ్గిరాల మండలాల పరిధిలో 25 దుకాణాలు ఉండగా, మొత్తం 571 దరఖాస్తులు వచ్చాయని సగటున ఒక్కో దుకాణానికి 23 మంది పోటీ పడ్డారని వివరించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తెనాలి : 80085 73125 పొన్నూరు : 80085 73144

? పట్టణంలోని నందులపేట జెండా చెట్టు బజార్‌లోని కాలువల్లో మురుగు పారుదల నిలిచి ఉంది. అడ్డంకులు, పూడికలతో కాలువలు నిండి ఉన్నాయి. **-మస్తాన్ వలి, నందులపేట**

✔ సమస్యను సత్వరం పరిష్కరిస్తాం.

? ఉడాకాలనీ నీటి ప్లాంట్ మార్గం, ఐతానగర్ అలకుంట వారి రోడ్డులో వీధి దీపాలు వెలగడం లేదు.

- కిషోర్, లక్ష్మి, ఉడా కాలనీ, ఐతానగర్

✔ మరమ్మతులు చేయిస్తాం.

(పై ప్రశ్నలకు మున్సిపల్ కమిషనర్ బి.శేషన్న సమాధానాలు ఇచ్చారు) – న్యూస్‌టుడే, తెనాలి టౌన్

? పట్టణ పరిధి 29వ వార్డులో రహదారి పల్లంగా మారడంతో వర్షపు నీరు నిలిచి రాకపోకలు నిర్వహించడం చాలా ఇబ్బందికరంగా ఉంది. **-షేక్ మస్తాన్ వలి**

✔ పల్లంగా ఉన్న రహదారికి మరమ్మతులు నిర్వహిస్తాం.

-అపర్ణ, సహాయ ఇంజినీర్

? పట్టణ పరిధి డీవీసీ కాలనీలోని మురుగు కాలువలో వ్యర్థాలు పేరుకుపోయాయి. దుర్వాసన వస్తుంది. **-ఎస్.నిర్మలదేవి, డీవీసీ కాలనీ**

✔ వ్యర్థాలను తొలగించేలా చర్యలు తీసుకుంటా. **-శ్రీనివాస రావు, ప్రజారోగ్యశాఖాధికారి** –న్యూస్‌టుడే, పొన్నూరు

దోమల నివారణ చర్యలు: మేమున్నాం.. మీకు తోడుగా.. శీర్షికన ఈనెల 11, 14న సమస్యలపై కథనాలు ప్రచురితమవ్వగా అధికారులు స్పందించి పరిష్కరించారు. ✦ పట్టణంలోని యడ్లలింగయ్య కాలనీలో దోమల నివారణ మందును పిచికారి చేయించారు. కాలువల్లో పూడికలు తొలగింప చేశారు. ✦ గంగానమ్మపేటలో వ్యర్థాలను తొలగించారు.

– న్యూస్‌టుడే, తెనాలి టౌన్

స్పందనకు వందనం

మౌలిక వసతుల కల్పనే ధ్యేయం

పెదకాకాని, న్యూస్‌టుడే: గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు అభివృద్ధే ధ్యేయంగా తెదేపా ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ తెలిపారు. ‘పల్లె పండగ’ వారోత్సవ కార్యక్రమంలో భాగంగా సోమవారం పెదకాకానిలో రూ.45 లక్షలు, నంబూరు రూ.15 లక్షలు, తక్కెళ్లపాడు రూ.10 లక్షలు, ఉప్పలపాడు రూ.10లక్షలు, కొప్పురావూరు రూ.10 లక్షలు, వెంకటకృష్ణాపురం రూ.10లక్షలతో నిర్మించనున్న సీసీరోడ్లు, డ్రెయిన్ల పనులకు సంబంధించి స్థానిక నేతలతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైకాపా హయాంలో పంచాయతీల వ్యవస్థ నిర్వీర్యం అవ్వడంతో గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతున్నట్లు చెప్పారు. ప్రజల సమస్యలు సత్వరంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.



ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్‌కి చెక్కు అందజేస్తున్న రామచంద్రపాలెం డ్వాక్రా మహిళలు

➡ పెదకాకాని సుందరయ్యకాలనీ అసైన్డ్, చెరువు పోరంబోకులో ఏర్పాటైంది. అసైన్డ్ భూమిలో ఇళ్లు నిర్మించుకున్న వారికి త్వరలో పట్టాలు ఇస్తామని ఎమ్మెల్యే చెప్పారు. చెరువు పోరంబోకు భూమిలో ఉన్న ఇళ్లకు ప్రభుత్వం నుంచి అనుమతులు వచ్చాక పట్టాలు ఇస్తామని ఆయన హామీ ఇచ్చారు.

వరద బాధితులకు అండగా డ్వాక్రా మహిళలు

పెదకాకాని, న్యూస్‌టుడే: వరద బాధితులకు రామచంద్రపాలెం డ్వాక్రా మహిళలు అండగా నిలిచారు. గ్రామంలోని డ్వాక్రా సభ్యులు అందరూ తమవంతుగా రూ.40వేలు వసూలు చేసిన నగదు చెక్కును సోమవారం స్థానిక ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్‌కి తక్కెళ్లపాడులో అందజేశారు. ఎమ్మెల్యే వారిని అభినందించారు.

ఏఎస్ఎన్ డిగ్రీ కళాశాలకు పురస్కారం

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: ఎడుస్కిల్స్, ఏఐసీటీఈ నేషనల్ ఇంటర్న్‌షిప్ పోర్టల్ నిర్వహించిన వర్చువల్ ఇంటర్న్‌షిప్స్‌లో దేశ వ్యాప్త డిగ్రీ కళాశాలల్లో ఏఎస్ఎన్ డిగ్రీ కళాశాల మూడో ర్యాంకు సాధించినట్లు విద్యా సంస్థల ఛైర్మన్, మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ తెలిపారు. పట్టణంలోని కళాశాలలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దీనితో పాటు సౌత్, సెంట్రల్ జోన్స్‌లో బెస్ట్ పెర్ఫార్మింగ్ డిగ్రీ కళాశాల పురస్కారం, ఎడు స్కిల్స్ సంస్థతో అనుబంధం ఉన్న దేశ వ్యాప్త విద్యా సంస్థలతో కలిసి ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్, వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం పొందామని చెప్పారు. తమ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కొలసాని రాంచంద్ సౌత్, సెంట్రల్ జోన్ డిగ్రీ కళాశాలల విభాగంలో ప్రిన్సిపల్ ఎక్స్‌లెన్స్ పురస్కారం అందుకున్నారని వివరించారు. ప్రిన్సిపల్ డాక్టర్ కొలసాని రాంచంద్ మాట్లాడుతూ రానున్న రోజుల్లోనూ మారిన అవసరాలను అందిపుచ్చుకుంటూ సాగుతామని వివరించారు. వివిధ ధ్రువపత్ర కోర్సులను పూర్తి చేసిన డిగ్రీ తుది ఏడాది విద్యార్థులను అభినందించారు. సమావేశంలో అన్నాబత్తుని సత్యనారాయణ, అధ్యాపకులు పాల్గొన్నారు.



ధ్రువపత్రాలతో అన్నాబత్తుని శివకుమార్, డాక్టర్ కొలసాని రాంచంద్

యువ వైఖానస అసోసియేట్స్ కన్వీనర్‌గా అనిల్‌కుమార్

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: యువ వైఖానస అసోసియేట్స్‌ను నూతనంగా ప్రారంభించినట్లు వైఖానస సేవా సంఘం అధ్యక్షుడు మేడూరు శ్రీనివాసమూర్తి పేర్కొన్నారు. ఆయన సోమవారం స్థానిక వేణుగోపాల స్వామి దేవస్థానంలో నిర్వహించిన యువ వైఖానస అసోసియేట్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ అనుబంధ సంఘానికి కన్వీనర్‌గా డాక్టర్ అనిల్‌కుమార్ వ్యవహరిస్తారని ఆయన వివరించారు. ఈ సంఘం ద్వారా వైఖానస యువతకు సేవలందించనున్నట్లు ఆయన వివరించారు.

జీబీసీ రహదారి పనులకు నిధులు

పొన్నూరు, న్యూస్‌టుడే: జీబీసీ ప్రధాన రహదారిలోని చేబ్రోలు-కొమ్మమూరు వంతెన నుంచి పొన్నూరు మండలం ములుకుదురు గ్రామ శివారు వరకు రహదారిపై అక్కడక్కడ గోతులు ఏర్పడ్డాయి. ప్రధాన రహదారి కావడంతో రాకపోకలు నిర్వహించడానికి వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఎట్టకేలకు రోడ్డు భవనల శాఖాధికారులు స్పందించారు. ఈ మార్గంలో రహదారి మరమ్మతులకు రూ.40 లక్షల నిధులను మంజూరు చేసినట్లు సహాయ ఇంజినీర్ గోగినేని శ్రీనివాసరావు వెల్లడించారు. ఈ నెల 19వ తేదీన టెండర్లు నిర్వహణకు అధికారులు ఏర్పాటు పూర్తి చేసినట్లు తెలిపారు. టెండర్ల ప్రక్రియ పూర్తి కాగానే మరమ్మతులను వెంటనే ప్రారంభించే విధంగా తగు చర్యలు తీసుకుంటామని అధికారులు పేర్కొంటున్నారు.



ప్రమాదకరంగా గుంత

పెదకాకానిలో కేంద్ర బృందం పర్యటన

పెదకాకాని, న్యూస్‌టుడే: పెదకాకాని, అనుమర్లపూడి గ్రామాల్లో సోమవారం కేంద్ర బృందం (జాతయస్థాయి పర్యవేక్షణ) సభ్యులు సురేంద్రనాథ్, అశోక్ సాహు పర్యటించారు. తొలుత పెదకాకాని ఎన్టీఆర్ కాలనీలో డ్వాక్రా యానిమేటర్లతో ఈ బృందం సమావేశమైంది. మహిళా సంఘాలకు (డ్వాక్రా) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలను వారు ఏ విధంగా సద్వినియోగం చేసుకుంటున్నారో యానిమేటర్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పెదకాకాని పంచాయతీ కార్యాలయంలో జాతీయ ఉపాధి హామీ పథకానికి సంబంధించి చేసిన అభివృద్ధి పనుల రికార్డులను పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు. రికార్డుల్లో వివరాలు సక్రమంగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఈవోపీఆర్డీ శ్రీనివాసరావు, డీఆర్‌డీఏ, డ్వామా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



దస్త్రాలు పరిశీలిస్తున్న కేంద్ర బృందం సభ్యులు

జిల్లా స్థాయిలో నారాకోడూరు విద్యార్థినుల ప్రతిభ



ప్రశంసాపత్రాలను చూపుతున్న విద్యార్థినులు

నారాకోడూరు (చేబ్రోలు), న్యూస్‌టుడే: స్వర్ణాంధ్ర 2047 అంశంపై గుంటూరులో సోమవారం నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో నారాకోడూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు ప్రతిభను చాటుకున్నారని ప్రధానోపాధ్యాయులు ఏడు కొండలు తెలిపారు. వ్యాసరచనలో ఎస్కే నజ్మ, చర్చ పోటీల్లో డి.ధరణి, కె.హారిక ప్రథమ స్థానంలోనూ, వక్తృత్వం పోటీల్లో ధరణి ద్వితీయ స్థానంలో గెలుపొంది జిల్లా ఉన్నతాధికారులనుంచి ప్రశంసాపత్రాలు అందుకున్నారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులను పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

మల్లన్న సేవలో ఇంటెలిజెన్స్ ఐజీ

పెదకాకాని, న్యూస్‌టుడే: పెదకాకాని మల్లేశ్వరస్వామిని సోమవారం రాష్ట్ర ఇంటెలిజెన్స్ ఐజీ పీహెచ్‌డీ రామకృష్ణ దర్శించుకున్నారు. ఈవో గోగినేని లీలాకుమార్ ఆయనకు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. ప్రదక్షిణ అనంతరం ఐజీ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఈవో శేషవస్త్రంతో ఆయన్ను సత్కరించి స్వామి చిత్రపటంతో పాటు లడ్డూ ప్రసాదాలు అందజేశారు.



ఐజీ రామకృష్ణకు స్వామి చిత్రపటం అందజేస్తున్న ఈవో

రద్దీ మార్గం.. ప్రయాణ భయం

తెనాలి నుంచి నందివెలుగు మీదుగా గుంటూరుకు దారి తీసే మార్గంలో రోడ్డు గుంతలు, గోతులతో దుర్భరంగా ఉంది. దానితో పాటు ఇదే మార్గంలో హాఫ్‌పేట వద్ద పంట కాలువపై ఉన్న వంతెన అత్యంత ప్రమాదకరంగా మారింది. కింది వైపు దిమ్మలు పగిలిపోయి, రెయిలింగ్ పడిపోయిన తీరుతో మొన్నటి వరదల ఉద్ధృతికి వంతెన కూలిపోతుందా? అని గ్రామస్థులు ఆందోళన చెందేలా పరిస్థితులు కళ్ల ముందు నిలిచాయి. ఇది అత్యంత రద్దీ మార్గం. ఆర్టీసీ బస్సులు, ఇసుక లారీలు, ఇతరత్రా భారీ వాహనాలు సైతం ఇదే వంతెనపై నుంచి వెళుతున్నాయి. నూతన నిర్మాణానికి ప్రతిపాదనలు నడుస్తున్నాయి తప్ప పనులు మాత్రం మొదలు కాలేదు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, తెనాలి టౌన్**



హాఫ్‌పేట వంతెన పై భాగం ఇలా..



పడిపోయిన రెయిలింగ్

వాహనం ఢీకొని ఒకరి మృతి

గుంటూరు రూరల్, న్యూస్‌టుడే: గుర్తు తెలియని వాహనం ఢీకొట్టి వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం వెలుగుచూసింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. రూరల్ మండలం పొత్తూరు గ్రామ సమీపంలో సుమారు 55 సంవత్సరాల గుర్తు తెలియని వ్యక్తి జాతీయ రహదారి దాటుతున్న సమయంలో వాహనం ఢీకొంది. తీవ్ర గాయాలపాలైన అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. నల్లపాడు పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని జీజీహెచ్‌కు తరలించారు. మృతుడి వివరాలు తెలియరాలేదు.

జూదరుల అరెస్టు

కొల్లిపర: చివలూరులో జూదం ఆడుతున్న ఎనిమిది మందిని అరెస్టు చేసినట్లు కొల్లిపర ఎస్సై కోటేశ్వరరావు తెలిపారు. వారి రూ.37,400 నగదు, నాలుగు ద్విచక్ర వాహనాలను జప్తుచేశామన్నారు.

పొంచి ఉన్న ప్రమాదం

హనుమాన్‌పాలెం వయా గుంటూరు రెండు వరుసల రహదారి గోతులమయంగా మారి ప్రమాదంగా మారింది. నందివెలుగు కూడలిలో గుంతలో పడి ప్రమాదాలు గురవుతుండటంతో వాహన చోదకులు, గ్రామస్థులు ప్రమాద హెచ్చరికను ఏర్పాటు చేశారు. గుంతపై కొండరాళ్లు పేర్చి, గోతాలు చుట్టి వాహన చోదకులను అప్రమత్తం చేస్తున్నారు. **- న్యూస్‌టుడే, కొల్లిపర**



గాలిలో ఫ్లెక్సీ..



చేబ్రోలు మసీదు సెంటర్ వద్ద ప్రధాన రహదారి పక్కన భవంతిపై భారీ ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. గాలికి ఇటీవల దాని కింద భాగం ఊడిపోయి ఎగురుతూ ఉంది. అది పూర్తిగా చినిగిపోతే రహదారిపై వెళ్లే వాహనాలపై పడే ప్రమాదం ఉంది. ఎటువంటి ప్రమాదం జరగకముందే దానిని తొలగించాలని వాహన చోదకులు కోరుతున్నారు.

-న్యూస్‌టుడే, చేబ్రోలు

గుంటూరు తూర్పు

విచారణకు కమిటీ నియామకం

గుంటూరు వైద్యం, న్యూస్‌టుడే: సర్వజనాసుపత్రి అత్యవసర విభాగంలో పని చేస్తున్న స్టాఫ్ నర్సు ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణకు కమిటీని నియమిస్తూ సూపరింటెండెంట్ కిరణ్ కుమార్ సోమవారం ఆదేశాలిచ్చారు. తాను ఆదివారం విధుల్లో ఉండగా టెక్నీషియన్ శివారెడ్డి తనను దుర్భాషలాడాడని రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. దీంతో డిప్యూటీ సూపరింటెండెంట్ ఉమాజ్యోతి అధ్యక్షతన ఐదుగురు సభ్యులతో ఓ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకోనున్నారు.

ధర వరలు



ఎన్టీఆర్ రైతుబజారులో ధరలు నిన్నటివి.. (కిలో ఒక్కింటికి రూ.ల్లో) టమాట 50, వంగ 23, బెండ 24, పచ్చిమిర్చి 19, కాకర 25, క్యారెట్ 40, క్యాలీఫ్లవర్ 38, క్యాబేజీ 24, బీర 28, దొండ 30, బంగాళదుంప 39, ఉల్లిపాయలు 32, గోరుచిక్కుళ్లు 28, దోస 25, పొట్ల 32, మునగ 8, పెద్ద చిక్కుళ్లు 64, చామదుంప 40, మునగ రూ.8, గోంగూర 10, తోటకూర 10, కొత్తిమీర 25, బీట్‌రూట్ 28, కీర 34, క్యాప్సికం 64, అల్లం 60, చిక్కుడు బీన్స్ 94, సొర కాయ 16, అరటి 7. -న్యూస్‌టుడే, పట్నంబజారు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
94406 38515, 80085 73097

? వసంతరాయపురం 2/4 రహదారి మార్జిన్‌లో స్థానికులు చెత్త, వ్యర్థాలు వేయడంతో పరిసరాలు అపరిశుభ్రంగా మారాయి..
- వెంకటేశ్వరరావు, స్థానికులు

✔ స్థానికులకు ఇబ్బంది లేకుండా చెత్త కుప్పలు తీయిస్తాం.
- అయూబ్‌ఖాన్, శానిటరీ సూపర్‌వైజర్

☛ పాతగుంటూరు బాలాజీనగర్ 3వలైన్‌లో సైడుకాల్వల్లో మురుగునీరు పారుదలకాక దుర్వాసనకు ఉండలేకపోతున్నామని స్థానికులు మేమున్నాం.. మీకుతోడుగాకు తెలియజేశారు. సమస్యను శానిటరీ సూపర్‌వైజర్‌కు తెలియజేయడంతో సిబ్బంది పంపి కాల్వల్లో పూడికలు తీయించారు.
- న్యూస్‌టుడే, నగరపాలకసంస్థ(గుంటూరు)

స్పందనకు వందనం

పది రూపాయల నాణేలను వినియోగించుకోవచ్చు


పది రూపాయల నాణేలు అందజేస్తున్న ఏజీఎం రమామోహన్

గుంటూరు నగరం, న్యూస్‌టుడే: పది రూపాయల నాణాలు చట్టబద్ధమైనవని ప్రజలంతా పది నాణేలు వినియోగించుకోవాలని కెనరా బ్యాంకు అసిస్టెంట్ జనరల్ మేనేజర్ రమా మోహన్ అన్నారు. బ్రాడీపేటలోని కెనరా బ్యాంకు రీజనల్ కార్యాలయంలో పది రూపాయల నాణేల వినియోగంపై సోమవారం ఖాతాదారులతో అవగాహన సదస్సు నిర్వహించారు. రమా మోహన్ మాట్లాడుతూ ప్రజలు రోజువారీ లావాదేవీలలో పది నాణేలు తప్పనిసరిగా వినియోగించుకోవాలని సూచించారు. డివిజనల్ మేనేజర్ కార్తీక్ తులసి మోహన్, చీఫ్ మేనేజర్ ప్రభాకర్ నాయక్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంలో పల్లెలు కళకళ

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రాకతో గ్రామీణ ప్రాంతాలు నూతన కార్యక్రమాల నిర్వహణతో కళకళలాడుతున్నాయని అఖిల భారత పంచాయతీ పరిషత్తు(న్యూదిల్లీ) జాతీయ ఉపాధ్యక్షుడు డాక్టర్ జాస్తి వీరాంజనేయులు తెలిపారు. గత అయిదేళ్లుగా పల్లెలు ఎటువంటి అభివృద్ధి లేకుండా కునారిల్లాయన్నారు. పంచాయతీరాజ్ వ్యవస్థను ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ గాడిన పెడుతున్నారన్నారు. గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పదవీ బాధ్యతలు స్వీకరించిన వెంటనే శాఖపై పట్టు సాధిస్తున్నారన్నారు. పల్లె పండగ పేరుతో వారం రోజుల పాటు కార్యక్రమాలను నిర్వహించడంతో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ముందడుగు పడినట్లయ్యిందన్నారు.

న్యాయం చేయండయ్యా


ఫిర్యాదారులతో మాట్లాడుతున్న ఎస్పీ సతీష్‌కుమార్

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి బాధితులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. ఎస్పీ సతీష్‌కుమార్, ఏఎస్పీ రమణమూర్తి, డీఎస్పీ సుబ్బారావు ఫిర్యాదులు స్వీకరించి వాటి పరిష్కారానికి ఆదేశించారు.

రూ.25 లక్షలు టోకరా

నేను వ్యవసాయం చేస్తుంటాను. గుంటూరుకు చెందిన వ్యాపారి వెంకటేశ్వరరావు ఆరు నెలల కిందట నా వద్ద రూ.25 లక్షలు విలువ చేసే 70 క్వింటాళ్ల మిర్చి కొనుగోలు చేశాడు. 15 రోజుల్లో డబ్బులు ఇస్తానని నెలలు గడచినా స్పందించడం లేదు. ఇంటివద్దకు వెళ్తే లేడంటున్నారు. నా ఫోన్ తీయడంలేదు. **- సుబానీ, రైతు**

రూ.20 లక్షలు స్వాహా చేశారు

నా ఇద్దరు పిల్లలు బీటెక్ చదువుకొని ఉద్యోగ ప్రయత్నాలు చేస్తున్నారు. వాళ్లు 10వ తరగతి చదువుకున్న పాఠశాలలోని ఉపాధ్యాయుడు సాంబశివరావు తనకు ఉన్న పరిచయాలతో ఉద్యోగాలు ఇప్పిస్తానని రూ.20 లక్షలు తీసుకున్నాడు. ఏళ్లు గడుస్తున్న ఉద్యోగం ఇప్పించకపోవడంతో డబ్బులు తిరిగి ఇవ్వమంటే చంపుతామని బెదిరిస్తున్నాడు. **- అరుణ**

తప్పుడు పత్రాలు సృష్టించారు

పొన్నెకల్లులోని నాకు చెందిన ఐదు ఎకరాల పొలం రూ.12.50 కోట్లకు విక్రయించటానికి ఒప్పందం చేసుకొని రూ.3.50 కోట్లు బయానా తీసుకున్నాను. బేరం తీసుకువచ్చిన నలుగురు మధ్యవర్తులకు ముందుగా రూ.2 లక్షలు ఇచ్చాను. రిజిస్ట్రేషన్ అయిన తర్వాత మిగిలిన నగదు ఇస్తానన్నాను. వారిలో ఓ వ్యక్తి మొత్తం కమిషన్ ఇవ్వాలని గొడవపెట్టుకున్నాడు. అందుకు ఒప్పుకోలేదని నా పొలం పత్రాలను ఫోర్జరీ చేసి తనకు అమ్మినట్లు తప్పుడు అగ్రిమెంట్ సృష్టించి మోసగించాలని చూస్తూ నన్ను బెదిరిస్తున్నాడు. **-ప్రసాదరావు, గోరంట్ల**


అర్జీలు స్వీకరిస్తున్న ఏఎస్పీ రమణమూర్తి, డీఎస్పీ సుబ్బారావు

నిందితులను అరెస్టు చేయలేదు



మా అమ్మ ఉమాదేవి వ్యవసాయశాఖలో ఉద్యోగినిగా పనిచేశారు. 2021లో ఆస్తులు రాయాలని వదిన వాళ్లు వేధించారు. వాళ్లు చెప్పిన మాటలు విని అప్పటి పోలీసులు ఇబ్బంది పెట్టారు. మనస్తాపానికి గురై అమ్మ ఆత్మహత్య చేసుకుంది. ఆమె మృతికి కారకులైన 9 మందిపై 2021లో పోలీసులకు ఫిర్యాదు చేస్తే ఇంతవరకు ఛార్జిషీట్ వేయలేదు. నిందితులపై చట్టపరమైన చర్యల తీసుకోవాలని కోరాను. **- అరుణ్‌బాబు**

దౌర్జన్యం చేశారు.. రక్షణ కల్పించండి


బాధితులు రాజశేఖర్, భార్య దుర్గాజగదీశ్వరి, కుమార్తెలు పూజిత, రేణుతేజశ్విని

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: ఆస్తి వివాదాల నేపథ్యంలో ప్రత్యర్థి 30 మందితో పాటు పొక్లెయిన్‌తో ఇంటిపైకి వచ్చి దౌర్జన్యం చేశారని, వారి బారి నుంచి ప్రాణ రక్షణ కల్పించాలంటూ పసికందుతోసహా బాలింతరాలు ఆమె తల్లిదండ్రులు, సోదరి సోమవారం ఎస్పీ కార్యాలయానికి వచ్చారు. వారి ఫిర్యాదు స్వీకరించిన అధికారులు రక్షణ కల్పించాలని ఆదేశించారు. బాధితులు విలేకరులతో మాట్లాడారు. మంగళగిరికి చెందిన యలమంచి రాజశేఖర్ విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు. తల్లిదండ్రుల ద్వారా సంక్రమించిన ఆస్తుల విషయంలో బంధువు మాపై బెదిరింపులు దిగుతున్నాడు. పెద్దకుమార్తె పూజిత రెండు నెలల కిందట బాబుకు జన్మనిచ్చింది. బాలింతరాలు. రెండవ కుమార్తె రేణుతేజశ్వినికి ఈ నెల 20న వివాహం. వారం రోజుల కిందట ఆ బంధువు ఇంటిపైకి 30 మందిని తీసుకువచ్చి దౌర్జన్యం చేశాడు. ఇంటిని కూల్చేస్తానని పొక్లెయిన్ తీసుకువచ్చాడు. నా కుమార్తెలిద్దరు అడ్డువెళ్లడంతో వారిపై దాడిచేశారు. ఆస్తులు విషయం న్యాయస్థానంలో ద్వారా పరిష్కరించుకుందామని చెబుతున్నా మాపై దౌర్జన్యం చేస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. వారి బారి నుంచి రక్షణ కల్పించాలని కోరాం' రాజశేఖర్ తెలిపారు.


జోరు వానతో అవస్థలు


మూడువంతెనల కింద వాహనచోదకులు ఇలా..

నెహ్రూనగర్, న్యూస్‌టుడే

నగరంలో సోమవారం ఉదయం నుంచి రాత్రి వరకు జోరు వాన కురిసింది. కొత్తపేట, గుంటూరువారితోట, ఆర్టీసీ బస్టాండ్, నాజ్‌సెంటర్, రైలుపేట, సాంబశివపేట, నెహ్రూనగర్, శారదాకాలనీ, మూడు వంతెనలు, బొంగరాలబీడు తదితర ప్రాంతాల్లోని రహదారులపై మురుగునీరు నిలవడంతో వాహనదచోకులు, పాదచారులు ఇబ్బందులకు గురయ్యారు. మూడు వంతెనల వద్ద మురుగునీటి వల్ల ట్రాఫిక్ జామ్‌కావడంతో జీఎంసీ సిబ్బంది వాహనాన్ని తీసుకువచ్చి మురుగును తొలగించారు. ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షానికి రహదారులు తటాకాలను తలపించడంతో ప్రయాణికులు రాకపోకలకు అవస్థలు పడ్డారు.

విభూతియోగంపై ప్రవచనాలు


మాట్లాడుతున్న సువీరానంద స్వామి

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: బృందావన గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం అన్నమయ్య కళావేదికపై సోమవారం రాత్రి చిన్మయమిషన్ సువీరానందస్వామి భగవద్గీత పదో అధ్యాయం విభూతియోగం జ్ఞానయజ్ఞం ప్రవచనాలను ప్రారంభించారు. తొలుత ఆలయ కమిటీ అధ్యక్షుడు సీహెచ్.మస్తానయ్య, సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావులు జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సువీరానంద స్వామి.. శ్రీకృష్ణ పరమాత్మ అర్జునుడితో చెప్పిన తన లీలావతార విశేషాలను వివరించారు. కార్యక్రమం బండ్లమూడి విజయలక్ష్మి సౌజన్యంతో జరిగింది.

ప్రజాఫిర్యాదులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలి


అర్జీలు స్వీకరిస్తున్న కమిషనర్ శ్రీనివాసులు

నగరపాలకసంస్థ(గుంటూరు), న్యూస్‌టుడే: ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులు, అర్జీలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కమిషనర్ పి.శ్రీనివాసులు ఆదేశించారు. ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా సోమవారం కౌన్సిల్ హాల్‌లో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో పట్టణ ప్రణాళిక 11, ఇంజినీరింగ్ 8, రెవెన్యూ 7, ప్రజారోగ్య విభాగం 5, అకౌంట్స్ విభాగం 6, ఉపా సెల్ 1 చొప్పున ఫిర్యాదులు రాగా, వచ్చిన అర్జీలను ఆయావిభాగాల అధికారులకు పంపి నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. అదనపు కమిషనర్ ఓబులేసు, డీసీలు సీహెచ్.శ్రీనివాస్, డి.శ్రీనివాసరావు, సీపీ రాంబాబు, ఎస్ఈ నాగమల్లేశ్వరరావు, ఎంహెచ్‌వో డాక్టర్ రవి, మేనేజరు ప్రసాద్, విభాగాల అధికారులు పాల్గొన్నారు.

కార్మికులకు రక్షణ పరికరాలు అందజేత

నగరపాలకసంస్థ: నగరంలో పార్కుల్లో పని చేసే కార్మికులు రక్షణ పరికరాలు ధరించే విధులు నిర్వహించాలని కమిషనర్ శ్రీనివాసులు ఆదేశించారు. సోమవారం కౌన్సిల్ హాల్‌లో కార్మికులకు రక్షణ పరికరాల కిట్లను అందజేశారు. పార్కుల్లో విధులు నిర్వహించే కార్మికులకు చేతి గ్లౌజులు, లాంగ్‌బూట్లు, రెయిన్‌కోటు, హెల్మెట్లు వంటి పరికరాలు అందించారు.

90 రోజుల ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం అమలు..

నగరపాలకసంస్థ: నగరంలో పారిశుద్ధ్యం మెరుగుపరిచేందుకు 90 రోజుల ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేపట్టనున్నట్లు కమిషనర్ శ్రీనివాసులు తెలిపారు. కౌన్సిల్ హాల్‌లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యాచరణపై విభాగాల అధికారులతో సోమవారం సమావేశం నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ.. శానిటరీ డివిజన్ వారీగా సీనియర్ అధికారులకు పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించినట్లు చెప్పారు. గుంటూరును స్వచ్ఛ నగరంగా మార్చుకునేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ప్రతిరోజు ఉదయం 5.30 గంటలకు జరిగే ప్రజారోగ్య కార్మికుల హాజరు ప్రత్యేకాధికారులు పరిశీలించాలని ఆదేశించారు. ఆయాప్రాంతాల్లో ప్రత్యేకాధికారులు తాగునీటి సరఫరా, రహదార్లు, డ్రెయిన్‌ల ఆక్రమణలు గుర్తిస్తే వెంటనే తొలగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో అదనపు కమిషనర్ ఓబులేసు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

హోంగార్డుల సాయం


చెక్కు అందిస్తున్న ఎస్పీ సతీష్‌కుమార్

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: హోంగార్డు గ్లోరీ ఫారెన్స్ ఉద్యోగ విరమణ చేశారు. ఆమెకు జిల్లాలోని సహచర హోంగార్డులందరూ తమ ఒకరోజు వేతనం రూ.2,27,910 ఆర్థిక సాయంగా ప్రకటించారు. ఆ మొత్తం నగదు చెక్కును సోమవారం ఎస్పీ సతీష్‌కుమార్ చేతుల మీదుగా అందజేశారు. ఆర్ఐ శ్రీనివాసరావు, ఆర్ఎస్సై రత్నరాజు పాల్గొన్నారు.

విద్యానగర్‌లో చోరీ

45 గ్రాముల బంగారు ఆభరణాల అపహరణ


ఇంట్లో బెడ్‌పై చిందరవందరగా వస్తువులు

పట్టాభిపురం, న్యూస్‌టుడే: విద్యానగర్‌లో చోరీ జరిగింది. దొంగలు 45 గ్రాముల బంగారు ఆభరణాలు అపహరించుకుపోయారు. పోలీసుల కథనం ప్రకారం.. విద్యానగర్ ఒకటో లైనులో నివాసం ఉంటున్న పావులూరి శ్రీరామ్‌చౌదరి గత నెల 23న కుటుంబ సభ్యులతో సహా హైదరాబాద్ వెళ్లారు. ఇది గమనించిన దొంగలు కిటికీ ధ్వంసం చేసి లోపలకు ప్రవేశించారు. బీరువా లాకర్‌ను తెరచి.. అందులో ఉన్న 45 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.2 లక్షల నగదు, రెండు కేజీల వెండి ఆభరణాలను దొంగిలించుకుపోయారు. హైదరాబాద్ నుంచి తిరిగి వచ్చిన శ్రీరామ్ చౌదరి ఇంట్లో దొంగతనం జరిగిందని గ్రహించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బాలికతో వైద్యుడి అసభ్య పవర్తన

పట్టాభిపురం, న్యూస్‌టుడే: ఫిజియోథెరపీ డాక్టర్ .. బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. కృష్ణనగర్‌లో ఉన్న ఫిజియోథెరపీ క్లినిక్‌లో కేవీపీ కాలనీకి చెందిన బాలిక ఫిజియోథెరపీ చేస్తుంది. వ్యాయామం గురించి వివరించే సమయంలో డాక్టర్ రాజేష్ తన పట్ల అసభ్యంగా ప్రవర్తించాడని సదరు బాలిక పట్టాభిపురం పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు విచారిస్తున్నారు.

అసభ్యపదజాలం చేసిన ఉద్యోగిపై కేసు

గుంటూరు నేరవార్తలు: అసభ్యపదజాలంతో దూషించాడంటూ జీజీహెచ్‌లోని ఓ స్టాఫ్‌నర్సు ఇచ్చిన ఫిర్యాదుపై సోమవారం కొత్తపేట పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు.. ఈ నెల 13న జీజీహెచ్‌లోని క్యాలివాల్టీలో విధులు నిర్వహిస్తున్న ఓ స్టాఫ్‌నర్సు వద్దకు అదే ఆసుపత్రిలోని ఉద్యోగి శివారెడ్డి వచ్చి స్పిరిట్‌డబ్బా తీసుకున్నాడు. స్పిరిట్‌ను వృథా చేయవద్దని చెప్పడంతో గొడవ పెట్టుకొని అసభ్య పదజాలంతో దూషించాడని, అతనిపై చర్యలు తీసుకోవాలని ఆమె ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ వీరయ్య తెలిపారు.

కిక్కిరిసిన ప్రయాణికులు


ప్రయాణికులతో కిక్కిరిసిన రైలు


రైళ్ల కోసం ఎదురుచూస్తున్న ప్రయాణికులు


ప్రయాణికులతో రద్దీగా ఆర్టీసీ బస్టాండు

పట్నంబజారు, న్యూస్‌టుడే: దసరా పండుగ ముగిసి సొంత ఊళ్లకు వచ్చిన వారంతా తిరుగు ప్రయాణమవ్వడంతో సోమవారం ఆర్టీసీ బస్టాండు ప్రాంగణం ప్రయాణికులతో కిక్కిరిసింది. ప్రయాణికుల సౌకర్యార్థం ఆర్టీసీ ఉన్నతాధికారులు చెన్నై, బెంగళూరు, తిరుపతి, హైదరాబాద్‌కు ప్రత్యేక బస్సుల్ని ఏర్పాటు చేశారు. సోమవారం ఉదయం 6గంటల నుంచే ప్రయాణికులు తమ గమ్యస్థానాలకు చేరుకొనేందుకు బస్టాండుకు చేరుకున్నారు. బెంగళూరు, తిరుపతి రూట్లల్లో తక్కువ సంఖ్యలో బస్సుల్ని ఏర్పాటు చేయటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. సుదూర ప్రాంతాలకు వెళ్లేవారు తగినన్ని బస్సులు లేకపోవటంతో బస్సుల రాక కోసం ఎదురు చూశారు. విశాఖపట్నం, విజయనగరం, హైదరాబాదు వైపు వెళ్లే రైళ్లు ప్రయాణికులతో కిక్కిరిశాయి. కొందరు ప్రయాణికులు రద్దీగా ఉన్న రైళ్లల్లో ప్రయాణం చేయలేక కార్లలో ఎక్కువ మొత్తాల్లో ఛార్జీలు చెల్లించుకొని తమ గమ్యస్థానాలకు చేరుకున్నారు.

ప్రయోగాత్మక వివరణతో గాత్ర కచేరి


కచేరీ చేస్తున్న మల్లాది సూరిబాబు

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: లక్ష్మీపురం శ్రీత్యాగరాజ సాంస్కృతిక సంఘం 46వ వార్షికోత్సవాలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా వాగ్గేయకారుల సంగీత మహోత్సవంలో భాగంగా త్యాగరాజస్వామి కళావేదికపై సోమవారం రాత్రి విద్వాంసుడు మల్లాది సూరిబాబు విశ్లేషణాత్మకంగా సంగీత కచేరీ జరిగింది. త్యాగరాజ స్వామి, ముత్తు స్వామి దీక్షితార్ తదితర వాగ్గేయకారుల రచనలను గానం చేసి అలరించారు. సంఘ కార్యదర్శి వల్లూరి కృష్ణకిశోర్, ఉపాధ్యక్షుడు ఎస్.గిరిజాశంకర్ కళాకారులను సత్కరించారు. వై.రాజ్యలక్ష్మి, ఫణితేజ కార్యక్రమాలను నిర్వహించారు.

భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలి

గుంటూరు క్రీడలు, న్యూస్‌టుడే: భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని రోటరీ ప్రేరణ సభ్యురాలు కె.చందన పేర్కొన్నారు. ఇటీవల జరిగిన రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో ప్రతిభ కనబర్చి పతకాలు సాధించిన క్రీడాకారుల్ని సోమవారం ఆమె అభినందిచారు. చందన మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు, ఓటములు ముఖ్యం కాదని, పాల్గొనడమే ప్రధానమన్నారు. ఓటమిని విజయానికి మెట్టుగా మలచుకుని ముందుకు సాగాలన్నారు. ప్రతి క్రీడాకారుడు నిర్దేశించుకున్న లక్ష్యం కోసం నిరంతరం కృషి చేయాలని, అప్పుడే విజయాలు హస్తగతం చేసుకోవచ్చన్నారు. నాథ్ వెల్‌నెస్ డైరెక్టర్ నూతలపాటి గోపీనాథ్ మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా క్రీడాకారుల్ని ప్రోత్సహిస్తున్నామన్నారు. పేద క్రీడాకారులకు అండగా నిలుస్తున్నామన్నారు. జిల్లా అథ్లెటిక్స్ సంఘ కార్యదర్శి జీవీఎస్ ప్రసాద్ మాట్లాడుతూ జిల్లా క్రీడాకారులు మొత్తం 34 పతకాలు సాధించారన్నారు. ఇందులో 13 బంగారు, 9 రజత, 12 కాంస్య పతకాలు ఉన్నాయన్నారు. ఈనెల 17 నుంచి 19వ తేదీ వరకు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో జరిగే సౌత్‌జోన్ అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొంటారని వివరించారు.

డ్రైనేజీ సమస్యలు రాకుండా చూడండి


పనులు పరిశీలిస్తున్న కమిషనర్ శ్రీనివాసులు

నగరపాలకసంస్థ(గుంటూరు), న్యూస్‌టుడే: నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఉన్న ప్రాంతాల్లో ఓవర్ ఫ్లో సమస్యలు రాకుండా చూడాలని కమిషనర్ శ్రీనివాసులు ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన ఆనందపేట, గోరంట్ల ప్రాంతాల్లో యూజీడీ, పారిశుద్ధ్య పనులు పరిశీలించారు. కమిషనర్ మాట్లాడుతూ.. యూజీడీ వల్ల మురుగునీరు నిలిచిన ప్రాంతాల్లో పరిశీలించి నీటిని మోటర్లతో తోడించాలని ఆదేశించారు. శివార్లలో మురుగునీరు నిలిచిపోకుండ కచ్చాకాల్వలు ఏర్పాటు చేయాలని సూచించారు. పర్యటనలో డీసీ వెంకటకృష్ణయ్య, ఈఈ కోటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

నగరపాలకసంస్థ: వాతావరణ హెచ్చరికల నేపథ్యంలో భారీ వర్షాల ప్రభావంతో నగరంలో సమస్యలు ఉత్పన్నమైతే వెంటనే పరిష్కరించేందుకు వీలుగా కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు కమిషనర్ శ్రీనివాసులు తెలిపారు. 24 గంటలు సిబ్బంది అందుబాటులో ఉండేలా కంట్రోల్ రూం నంబరు 0863- 2345105 పనిచేస్తుందన్నారు. ప్రజల నుంచి అందే ఫిర్యాదులపై ఎస్ఈ, సీఎంవోహెచ్, ఎంహెచ్‌వో సమన్వయం చేసుకుంటారన్నారు. చెట్లు కొమ్మలు విరిగి పడితే వెంటనే తొలగించేలా ఏడీహెచ్‌ని, తాగునీటి సరఫరాకు ఇబ్బందులు లేకుండా రిజర్వాయర్‌ల వద్ద జనరేటర్లు ఏర్పాటు చేసుకోవాలని ఆదేశాలిచ్చారు. లోతట్టు ప్రాంతాల్లో నీరు చేరితే ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించడానికి సిద్ధంగా ఉండాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు.

రక్షణ లేక ప్రమాదకరంగా...


రక్షణ గోడ లేని పెద్దకాలువ

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: సీతానగర్ నుంచి కాకానిరోడ్డుకు వెళ్లే మార్గంలో పెద్ద మురుగుకాలువ ప్రమాదకరంగా మారడంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గుంటూరు తూర్పులోని పలు ప్రాంతాలకు చెందిన మురుగు ఈ కాలువ ద్వారా నగరం నుంచి బయటకు వెళ్తోంది. పెద్ద పరిమాణం కలిగిన కాలువ చుట్టూ ఎటువంటి రక్షణ లేకపోవడంతో కాలువ ఆనుకొని ఉన్న రోడ్డు కొంతభాగం శిథిలమై విరిగిపోయింది. ఈ మార్గంలో ప్రయాణం ప్రమాదకరంగా మారింది. ఇటుగా సీతానగర్, న్యూగుంటూరు, గూడ్స్‌షెడ్డు, అరుంధతినగర్, పరమయ్యకుంట పరిసర ప్రాంతాలకు చెందిన వేలాదిమంది నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. లారీలు అధికంగా తిరుగుతుంటాయి. వాటికి ఎదురుగా మరో వాహనం వచ్చిందంటే కాలువలోకి జారిపడే ప్రమాదం ఉంది. వర్షం వచ్చినప్పుడు కాలువపైకి మురుగు పొంగిపొర్లడంతో అక్కడ కాలువ ఉన్నట్లు తెలియక పాదచారులు కొట్టుకుపోయే ప్రమాదం ఉంది. అధికారులు స్పందించి కాలువపైన రక్షణగా మూతలు లేదా సిమెంట్ దిమ్మెలు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

కాసులిస్తేనే విద్యుత్తు కనెక్షన్లు

వసూళ్ల వ్యవహారంపై సోషల్ మీడియాలో చక్కర్లు

గుంటూరు విద్యుత్తు, న్యూస్‌టుడే

రాజధాని అమరావతి నేపథ్యంలో గుంటూరు నగరంలో బహుళ అంతస్తుల భవనాల నిర్మాణం బాగా పెరిగింది. వీటికి విద్యుత్తు కనెక్షన్లు మంజూరు చేయాలంటే చేయి తడపాల్సి వస్తుందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇన్నర్ రింగ్ రోడ్డులో అపార్ట్‌మెంట్లకు విద్యుత్తు కనెక్షన్ల కోసం వసూళ్లు అంటూ సోషల్ మీడియాలో సోమవారం వార్త చక్కర్లు కొడుతుండటం గమనార్హం. విద్యుత్తు సంస్థ అధికారులతో విసిగిపోయి ఈ తరహా నిరసనకు దిగినట్లు సమాచారం.

ప్రతి మీటర్‌కు కనీసం రూ.5 వేలు

అపార్ట్‌మెంట్‌లో ఉండే ఫ్లాట్ల సంఖ్య ఆధారంగా విద్యుత్తు సంస్థ ఉద్యోగులు వసూళ్లకు తెర దింపుతున్నట్లు సమాచారం. ఒక్కొక్క మీటర్ మంజూరుకు కనీసం రూ.5 వేలు లంచం ఇచ్చేవిధంగా బిల్డర్‌తో ఒప్పందం చేసుకుంటున్నారనేది ప్రధాన ఆరోపణ. విద్యుత్తు సరఫరా లేకుండా ఫ్లాట్లలో వచ్చేందుకు ఎవరూ ఆసక్తి చూపరు. అందువల్ల అడిగినంత ముట్టజెప్పి తమ పని చేసుకుంటున్నారు. వారు ఆ మొత్తాన్ని ఫ్లాట్ల అమ్మకంలో జత చేసి సొమ్ము చేసుకుంటున్నారు. అంతిమంగా ఆ మొత్తం వినియోగదారుడి నుంచి వసూలు చేస్తున్నట్లే లెక్క.

మధ్యవర్తుల ప్రమేయం

విద్యుత్తు సంస్థ ఉద్యోగులు, బిల్డర్ల మధ్య ఒప్పందం జరిగేవిధంగా మధ్యవర్తుల ప్రమేయం ఎక్కువగా ఉంది. విద్యుత్తు సర్వీసు మంజూరు చేయాలంటే పలు నిబంధనలను పాటించాల్సి ఉంది. అందుకు సంబంధించిన రికార్డులను తయారు చేయాల్సి ఉంటుంది. ఈ వ్యవహారాలన్నీ మధ్యవర్తులే చూసుకుంటారు. వీళ్లే బిల్డర్ వద్ద వసూలు చేసుకుని విద్యుత్తు సంస్థ ఉద్యోగులకు పంపిణీ చేస్తుంటారు. అయినప్పటికీ పనులు చేయడంలో జాప్యం జరుగుతున్న సమయంలోనే సోషల్ మీడియాలో పోస్టులు పెట్టుతున్నారని, లేకపోతే వారి పని పూర్తయితే ఎవరూ ఫిర్యాదు చేసేందుకు ముందుకు రారని పలువురు తెలుపుతుండటం గమనార్హం.

ఫిర్యాదు చేస్తే చర్యలు: కేవీఎల్ఎన్ మూర్తి, ఎస్ఈ గుంటూరు సర్కిల్

నూతన సర్వీసుల మంజూరులో జాప్యం జరిగితే తనకు నేరుగా ఫిర్యాదు చేయొచ్చు. విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకుంటాం. నిబంధనలు పాటించిన వారి దరఖాస్తులను నిర్దిష్ట గడువు లోపు పరిష్కరించాల్సి ఉంటుంది. అలా చేయకపోతే వారిపై చర్యలుంటాయి. అందువల్ల వినియోగదారులు ఇబ్బందులను తన దృష్టికి తీసుకురావాలి. ఎవరికీ లంచం ఇవ్వాల్సిన పనిలేదు.

గుంటూరు పశ్చిమ

భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలి


పతకాలు సాధించిన క్రీడాకారుల్ని అభినందించిన చందన

గుంటూరు క్రీడలు, న్యూస్‌టుడే: భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని రోటరీ ప్రేరణ సభ్యురాలు కె. చందన పేర్కొన్నారు. ఇటీవల జరిగిన రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో ప్రతిభ కనబర్చి పతకాలు సాధించిన క్రీడాకారుల్ని సోమవారం ఆమె అభినందిచారు. చందన మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు, ఓటములు ముఖ్యం కాదని, పాల్గొనడమే ప్రధానమన్నారు. ఓటమిని విజయానికి మెట్టుగా మలచుకుని ముందుకు సాగాలన్నారు. ప్రతి క్రీడాకారుడు నిర్దేశించుకున్న లక్ష్యం కోసం నిరంతరం కృషి చేయాలని, అప్పుడే విజయాలు హస్తగతం చేసుకోవచ్చన్నారు. నాథ్ వెల్‌నెస్ డైరెక్టర్ నూతలపాటి గోపీనాథ్ మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా క్రీడాకారుల్ని ప్రోత్సహిస్తున్నామన్నారు. పేద క్రీడాకారులకు అండగా నిలుస్తున్నామన్నారు. జిల్లా అథ్లెటిక్స్ సంఘ కార్యదర్శి జీవీఎస్ ప్రసాద్ మాట్లాడుతూ జిల్లా క్రీడాకారులు మొత్తం 34 పతకాలు సాధించారన్నారు. ఇందులో 13 బంగారు, 9 రజత, 12 కాంస్య పతకాలు ఉన్నాయన్నారు. ఈనెల 17 నుంచి 19వ తేదీ వరకు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో జరిగే సౌత్‌జోన్ అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొంటారని వివరించారు.

నేటి నుంచి రాష్ట్ర స్థాయి చదరంగం పోటీలు

గుంటూరు (క్రీడలు), న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి చదరంగం పోటీలు ఈనెల 15 నుంచి 17వ తేదీ వరకు జరుగుతాయని టోర్నమెంట్ డైరెక్టర్ చక్రవర్తి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గోరంట్ల లోని నెక్సెజెన్ ఇంటర్నేషనల్ పాఠశాలలో పోటీలు జరుగుతాయన్నారు. 15 సంవత్సరాల లోపు వయసున్న బాలబాలికలు ఈ పోటీల్లో పాల్గొనవచ్చన్నారు. 2009, జూన్ 1 తర్వాత జన్మించినవారు అర్హులన్నారు. విజేతలను జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేస్తామని వివరించారు.

డ్రెయిన్లు ఆక్రమించినా చోద్యం చూస్తారంతే..!

నగరపాలక సంస్థ యంత్రాంగం నిర్లక్ష్యం ★ కుచించుకుపోతున్న లక్ష్మీపురం ప్రధాన రహదారి

లక్ష్మీపురం(గుంటూరు), న్యూస్‌టుడే

ఎవరికి వారు డ్రెయిన్లు ఆక్రమించేసి దుకాణాలు నిర్మించారు. వాటిని టిఫిన్, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లకు అద్దెలకు ఇచ్చేసి ఆదాయం గడిస్తున్నారు. గత అయిదేళ్లుగా ఎక్కడికక్కడ ఈ తరహా ఆక్రమణలు ఎక్కువైనా అటు టౌన్ ప్లానింగ్, ఇటు ఇంజినీరింగ్ అధికారులు పట్టించుకోలేదు. దీంతో చిన్నపాటి వర్షం కురిసినా.. నీరు కాల్వలోకి వెళ్లకుండా రోడ్లపై నిలిచిపోతున్నాయి. ఆక్రమణలతో జనం అవస్థలు పడుతున్నా నగరపాలక సంస్థ అధికార యంత్రాంగానికి మాత్రం పట్టడం లేదు.

మురుగు ముంచెత్తుతున్నా పట్టదా...

లక్ష్మీపురం ప్రధాన రహదారి యావత్తు డ్రెయిన్లపై ర్యాంపులు ఏర్పాటు చేసి ఆక్రమించారు. వర్షపునీరు పోయే వీల్లేకుండా దుకాణాల ముందు నిర్మించిన ర్యాంపుల మధ్యలో చిన్న మ్యాన్‌హోల్స్ పేరుకు మాత్రం పెడుతున్నారు. వాటిలో నుంచి రోడ్డుపై పడ్డ వర్షపునీరు కాల్వలోకి వెళ్లడం లేదు. చాలా ప్రాంతాల్లో పెద్ద పెద్ద భవనాలకు తగిన విధంగా డ్రెయిన్ల సామర్థ్యం మాత్రం పెంచలేదు. ప్రధాన డ్రెయిన్లలో కనీసం పూడిక తీయడం కూడా కష్టంగా ఉంటుంది. గత ప్రభుత్వంలో ప్రజాప్రతినిధులు, అధికారులు కుమ్మక్కై ఆక్రమణల సంగతి పట్టించుకోకపోవడం వల్లే ఈ పరిస్థితి దాపురించిందని ప్రజలు విమర్శిస్తున్నారు. పాటిబండ్ల సీతారామయ్య విగ్రహం ఎదురుగా ఉన్న వాణిజ్య సముదాయం పక్కన ఓ టిఫిన్ సెంటర్ నిర్వాహకులు డ్రెయిన్ మొత్తం ఆక్రమించినా అధికారులకు కనిపించడం లేదు. గత ప్రభుత్వంలో వైకాపా నేతల అండదండలు ఉండడంతో కార్పొరేషన్ అధికారులు చూసీచూడనట్లు వదిలేశారు. ఈ ప్రాంతంలో రోడ్డుపై పడ్డ వర్షపునీరు కాల్వలోకి వెళ్లే వీల్లేకుండా సిమెంటుతో ఫ్లోరింగ్ చేసేసి రెండు వైపులా ర్యాంపులు ఏర్పాటు చేశారు. ఫలితంగా మురుగునీరు పొంగి పొర్లడంతో రాకపోకలకు ఇబ్బందిగా ఉంటుంది. పారిశుద్ధ్య సిబ్బంది పూడిక తొలగించాలంటే తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది. శానిటరీ అధికారులు ఆక్రమణలు తొలగించేలా చర్యలు తీసుకోవాలని ఇంజినీరింగ్, టౌన్‌ప్లానింగ్ అధికారులను కోరుతున్నా పట్టించుకోవడం లేదని వారు వాపోతున్నారు. పదేపదే అడగటంతో పక్కనే ఉన్న కాంప్లెక్స్ డ్రెయిన్‌పై గచ్చును ఎట్టకేలకు పగలగొట్టారు.


ర్యాంపుల కారణంగా లక్ష్మీపురం ప్రధాన రహదారిలో మురుగునీరు పొంగి నిలిచిపోతుందిలా..


పూడిక తొలగించేందుకు వీల్లేక పోవడంతో కొద్దిగా పగలగొట్టి వదిలేశారిలా..


డ్రెయిన్‌ను ఆక్రమించేశారిలా...

దారి పొడవునా..

ఇదే రహదారిలో మదర్‌థెరిసా విగ్రహం నుంచి బృందావన్ గార్డెన్స్ వరకు ఎన్నో ఫుడ్ కోర్టులు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, బిర్యాని సెంటర్లు.. ఇలా అన్నీ డ్రెయిన్ల మీద వరకు నిర్మించినా పట్టించుకునే వారే లేకుండా పోయారు. చూసేందుకు షాపింగ్‌మాల్స్ హంగు, ఆర్భాటాలతో ఉన్నప్పటికీ వర్షం పడ్డే లోపలకు మురుగునీటిలో నుంచే వెళ్లాల్సి వస్తోందని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా నగరపాలక యంత్రాంగం మామూళ్ల మత్తు నుంచి బయటకు వచ్చి చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

విజేతలకు బహుమతులు

విద్యాశాఖ ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర-2047 దార్శనిక ప్రణాళికలో భాగంగా నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వం, చర్చ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న డీఆర్వో పెద్ది రోజా, ప్రత్యేక ఉప కలెక్టర్ లక్ష్మీకుమారి, సమగ్ర శిక్ష అదనపు సమన్వయకర్త విజయలక్ష్మి, ఆర్డీవో శ్రీనివాసరావు, డీఈవో శైలజ తదితరులు.



-న్యూస్‌టుడే, కలెక్టరేట్ (గుంటూరు)

కూటమి ప్రభుత్వంలో పల్లెలు కళకళ

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రాకతో గ్రామీణ ప్రాంతాలు నూతన కార్యక్రమాల నిర్వహణతో కళకళలాడుతున్నాయని అఖిల భారత పంచాయతీ పరిషత్తు(న్యూదిల్లీ) జాతీయ ఉపాధ్యక్షుడు డాక్టర్ జాస్తి వీరాంజనేయులు తెలిపారు. గత అయిదేళ్లుగా పల్లెలు ఎటువంటి అభివృద్ధి లేకుండా కునారిల్లాయన్నారు. పంచాయతీరాజ్ వ్యవస్థను ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ గాడిన పెడుతున్నారన్నారు. గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పదవీ బాధ్యతలు స్వీకరించిన వెంటనే శాఖపై పట్టు సాధిస్తున్నారన్నారు. పల్లె పండగ పేరుతో వారం రోజుల పాటు కార్యక్రమాలను నిర్వహించడంతో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ముందడుగు పడినట్లయ్యిందన్నారు.

పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి


కార్మికులకు వస్త్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మాధవి

పట్టాభిపురం, న్యూస్‌టుడే: ప్రజల ఆరోగ్యానికి, పరిసరాల పరిశుభ్రతకు పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న సేవలు వెలకట్టలేనివని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి పేర్కొన్నారు. ఆడిటర్ గోపీకృష్ణ ఆధ్వర్యంలో నగరం పాలెంలో మహిళా పారిశుద్ధ్య కార్మికులకు వస్త్రాలు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు ప్రాణాలు సైతం లెక్క చేయకుండా సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. కరోనా సమయంలో వారి పనితీరు అమోఘమని కొనియాడారు. ఎప్పటికప్పుడు వీధుల్ని శుభ్రం చేస్తూ కాల్వల్లో పూడిక తొలగిస్తూ పారిశుద్ధ్యం క్షీణించకుండా పని చేయాలన్నారు. పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ శనక్కాయల అరుణ, ఆడిటర్ గోపీకృష్ణ, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

విభూతియోగంపై ప్రవచనాలు


మాట్లాడుతున్న సువీరానంద స్వామి

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: బృందావన గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం అన్నమయ్య కళా వేదికపై సోమవారం రాత్రి చిన్మయమిషన్ సువీరానంద స్వామి భగవద్గీత పదో అధ్యాయం విభూతియోగం జ్ఞానయజ్ఞం ప్రవచనాలను ప్రారంభించారు. తొలుత ఆలయ కమిటీ అధ్యక్షుడు సీహెచ్. మస్తానయ్య, సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావులు జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సువీరానందస్వామి.. శ్రీకృష్ణ పరమాత్మ అర్జునుడితో చెప్పిన తన లీలావతార విశేషాలను వివరించారు. కార్యక్రమం బండ్లమూడి విజయలక్ష్మి సౌజన్యంతో జరిగింది.

ప్రయోగాత్మక వివరణతో గాత్ర కచేరి


కచేరీ చేస్తున్న మల్లాది సూరిబాబు

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: లక్ష్మీపురం శ్రీత్యాగరాజ సాంస్కృతిక సంఘం 46వ వార్షికోత్సవాలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా వాగ్గేయకారుల సంగీత మహోత్సవంలో భాగంగా త్యాగరాజస్వామి కళావేదికపై సోమవారం రాత్రి విద్వాంసుడు మల్లాది సూరిబాబు విశ్లేషణాత్మకంగా సంగీత కచేరీ జరిగింది. త్యాగరాజ స్వామి, ముత్తు స్వామి దీక్షితార్ తదితర వాగ్గేయకారుల రచనలను గానం చేసి అలరించారు. సంఘ కార్యదర్శి వల్లూరి కృష్ణ కిశోర్, ఉపాధ్యక్షుడు ఎస్. గిరిజాశంకర్ కళాకారులను సత్కరించారు. వై. రాజ్యలక్ష్మి, ఫణితేజ కార్యక్రమాలను నిర్వహించారు.

డ్రెయినేజీ సమస్యలు రాకుండా చూడండి

నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే: నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఉన్న ప్రాంతాల్లో ఓవర్ ఫ్లో సమస్యలు రాకుండా చూడాలని కమిషనర్ శ్రీనివాసులు ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన ఆనందపేట, గోరంట్ల ప్రాంతాల్లో యూజీడీ, పారిశుద్ధ్య పనులు పరిశీలించారు. కమిషనర్ మాట్లాడుతూ.. యూజీడీ వల్ల మురుగునీరు నిలిచిన ప్రాంతాల్లో పరిశీలించి నీటిని మోటార్లతో తోడించాలని ఆదేశించారు.

☛ వాతావరణ హెచ్చరికల నేపథ్యంలో భారీ వర్షాల ప్రభావంతో నగరంలో సమస్యలు ఉత్పన్నమైతే వెంటనే పరిష్కరించేందుకు వీలుగా కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు కమిషనర్ శ్రీనివాసులు తెలిపారు. కంట్రోల్ రూం నం: 0863- 2345105 పని చేస్తుందన్నారు. ప్రజల నుంచి అందే ఫిర్యాదులపై ఎస్‌ఈ, సీఎంవోహెచ్, ఎంహెచ్‌వో సమన్వయం చేసుకుంటారన్నారు.

90 రోజుల ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం: నగరంలో పారిశుద్ధ్యం మెరుగుపర్చేందుకు 90 రోజుల ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేపట్టనున్నట్లు కమిషనర్ తెలిపారు. కౌన్సిల్ హాల్‌లో విభాగాల అధికారులతో సోమవారం సమావేశం నిర్వహించారు.

కాసులిస్తేనే విద్యుత్తు కనెక్షన్లు

వసూళ్ల వ్యవహారంపై సోషల్ మీడియాలో చక్కర్లు

గుంటూరు విద్యుత్తు, న్యూస్‌టుడే:

రాజధాని అమరావతి నేపథ్యంలో గుంటూరు నగరంలో బహుళ అంతస్తుల భవనాల నిర్మాణం బాగా పెరిగింది. వీటికి విద్యుత్తు కనెక్షన్లు మంజూరు చేయాలంటే చేయి తడపాల్సి వస్తుందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇన్నర్ రింగ్ రోడ్డులో అపార్ట్‌మెంట్లకు విద్యుత్తు కనెక్షన్ల కోసం వసూళ్లు అంటూ సోషల్ మీడియాలో సోమవారం వార్త చక్కర్లు కొడుతుండటం గమనార్హం. విద్యుత్తు సంస్థ అధికారులతో విసిగిపోయి ఈ తరహా నిరసనకు దిగినట్లు సమాచారం.



ప్రతి మీటర్‌కు కనీసం రూ.5 వేలు

అపార్ట్‌మెంట్‌లో ఉండే ప్లాట్ల సంఖ్య ఆధారంగా విద్యుత్తు సంస్థ ఉద్యోగులు వసూళ్లకు తెర దింపుతున్నట్లు సమాచారం. ఒక్కొక్క మీటర్ మంజూరుకు కనీసం రూ. 5 వేలు లంచం ఇచ్చేవిధంగా బిల్డర్‌తో ఒప్పందం చేసుకుంటున్నారనేది ప్రధాన ఆరోపణ. విద్యుత్తు సరఫరా లేకుండా ప్లాట్లలో వచ్చేందుకు ఎవరూ ఆసక్తి చూపరు. అందువల్ల అడిగినంత ముట్టజెప్పి తమ పని చేసుకుంటున్నారు. వారు ఆ మొత్తాన్ని ప్లాట్ల అమ్మకంలో జత చేసి సొమ్ము చేసుకుంటున్నారు. అంతిమంగా ఆ మొత్తం వినియోగదారుడి నుంచి వసూలు చేస్తున్నట్లే లెక్క.

మధ్యవర్తుల ప్రమేయం

విద్యుత్తు సంస్థ ఉద్యోగులు, బిల్డర్ల మధ్య ఒప్పందం జరిగేవిధంగా మధ్యవర్తుల ప్రమేయం ఎక్కువగా ఉంది. విద్యుత్తు సర్వీసు మంజూరు చేయాలంటే పలు నిబంధనలను పాటించాల్సి ఉంది. అందుకు సంబంధించిన రికార్డులను తయారు చేయాల్సి ఉంటుంది. ఈ వ్యవహారాలన్నీ మధ్యవర్తులే చూసుకుంటారు. వీళ్లే బిల్డర్ వద్ద వసూలు చేసుకుని విద్యుత్తు సంస్థ ఉద్యోగులకు పంపిణీ చేస్తుంటారు. అయినప్పటికీ పనులు చేయడంలో జాప్యం జరుగుతున్న సమయంలోనే సోషల్ మీడియాలో పోస్టులు పెట్టుతున్నారని, లేకపోతే వారి పని పూర్తయితే ఎవరూ ఫిర్యాదు చేసేందుకు ముందుకు రారని పలువురు తెలుపుతుండటం గమనార్హం.

ఫిర్యాదు చేస్తే చర్యలు: కేవీఎల్ఎన్ మూర్తి, ఎస్‌ఈ గుంటూరు సర్కిల్

నూతన సర్వీసుల మంజూరులో జాప్యం జరిగితే తనకు నేరుగా ఫిర్యాదు చేయొచ్చు. విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకుంటాం. నిబంధనలు పాటించిన వారి దరఖాస్తులను నిర్దిష్ట గడువు లోపు పరిష్కరించాల్సి ఉంటుంది. అలా చేయకపోతే వారిపై చర్యలుంటాయి. అందువల్ల వినియోగదారులు ఇబ్బందులను తన దృష్టికి తీసుకురావాలి. ఎవరికీ లంచం ఇవ్వాల్సిన పనిలేదు.

గుంతల్లో నీరు.. రాకపోకలకు బేజారు..

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: నగరంలో గుంతలు లేని రహదారులున్నాయంటే వేళ్లపై లెక్కించాల్సిందే. ప్రస్తుతం వర్షాలతో రోడ్లపై ఉన్న గుంతల్లో వర్షం నీరు నిలిచిపోతుంది. రహదారులపై ప్రయాణిస్తున్నప్పుడు పక్కగా వాహనాలు వెళ్తున్నప్పుడు వర్షం, మురుగు నీరు చింది మీద పడుతుండటంతో దుస్తులు పాడవుతున్నాయని పాదచారులు వాపోతున్నారు. చిన్నపాటి గుంతలు సైతం ప్రస్తుతం తీవ్ర ఇబ్బందిని తెచ్చిపెడుతున్నాయని బెంబేలెత్తుతున్నారు. నగరపాలక సంస్థ అధికారులు కనీసం మరమ్మతులకు కూడా ముందుకు రాకపోవడం.. వర్షాలు పడుతున్న వేళ రాకపోకలు సాగించేందుకు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు ముందుకొచ్చి మరమ్మతులు చేపట్టాలని నగరవాసులు కోరుతున్నారు.


అరండల్‌పేట 8/1లో గుంతల్లో నిలిచిన వర్షపు మురుగునీరు


లాడ్జికూడలి మదర్‌థెరిసా విగ్రహ కూడలిలో మలుపు ప్రాంతంలో నిలిచిన వర్షపునీరు

దౌర్జన్యం చేశారు.. రక్షణ కల్పించండి


బాధితులు రాజశేఖర్, భార్య దుర్గాజగదీశ్వరి, కుమార్తెలు

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: ఆస్తి వివాదాల నేపథ్యంలో ప్రత్యర్థి 30 మందితో పాటు పొక్లెయిన్‌తో ఇంటిపైకి వచ్చి దౌర్జన్యం చేశారని, వారి బారి నుంచి ప్రాణ రక్షణ కల్పించాలంటూ పసికందుతో సహా బాలింతరాలు, ఆమె తల్లిదండ్రులు, సోదరి సోమవారం ఎస్పీ కార్యాలయానికి వచ్చారు. వారి ఫిర్యాదు స్వీకరించిన అధికారులు రక్షణ కల్పించాలని ఆదేశించారు. బాధితులు విలేకరులకు తమ గోడు విన్నవించారు. మంగళగిరికి చెందిన విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు యలమంచి రాజశేఖర్ మాట్లాడుతూ 'తల్లిదండ్రుల ద్వారా సంక్రమించిన ఆస్తుల విషయంలో బంధువు మాపై బెదిరింపులు దిగుతున్నాడు. పెద్దకుమార్తె పూజిత రెండు నెలల కిందట బాబుకు జన్మనిచ్చింది. బాలింతరాలు. రెండో కుమార్తె రేణుతేజశ్వినికి ఈ నెల 20న వివాహం. వారం రోజుల కిందట ఆ బంధువు ఇంటిపైకి 30 మందిని తీసుకువచ్చి దౌర్జన్యం చేశాడు. ఇంటిని కూల్చేస్తానని పొక్లెయిన్ తీసుకువచ్చాడు. నా కుమార్తెలిద్దరు అడ్డువెళ్లడంతో వారిపై దాడిచేశారు. ఆస్తులు విషయం న్యాయస్థానం ద్వారా పరిష్కరించుకుందామని చెబుతున్నా మాపై దౌర్జన్యం చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. వారి నుంచి రక్షణ కల్పించాలని కోరాం' అన్నారు.

17న శిర్డీ సాయిబాబా విగ్రహ ప్రతిష్ఠ

గోరంట్ల, న్యూస్‌టుడే: అభయాంజనేయ స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీశిర్డీ సాయిబాబా విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం ఈ నెల 17న జరుగుతుందని నిర్వాహకులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బొంతపాడు సమీపంలోని జాతీయ రహదారి పక్కన విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవానికి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా 15న గోపూజ, గణపతి పూజ, స్వామి వారి విగ్రహాల జలాధివాసం, 16న దత్త హోమం, నైవేద్య నీరాజనం, 17న ఉదయం 7.43 గంటలకు సాయిబాబా విగ్రహ ప్రతిష్ఠ అనంతరం పూర్ణాహుతి జరుగుతుందన్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

ఎంబీబీఎస్‌లో మొదటి ఏడాది కీలకం


ప్రసంగిస్తున్న ప్రిన్సిపల్ టీటీకే రెడ్డి

గుంటూరు వైద్యం, న్యూస్‌టుడే: మొదటి ఏడాది ఎంబీబీఎస్‌లో బోధించే పాఠ్యాంశాలే భవిష్యత్తు వైద్యవిద్యకు పునాది అని గుంటూరు వైద్య కళాశాల ప్రధానాచార్యులు టీటీకే రెడ్డి సూచించారు. వైద్య విద్యా సంవత్సరం ప్రారంభం సందర్భంగా సోమవారం కళాశాలలో నూతనంగా ప్రవేశం పొందిన విద్యార్థులను ఉద్దేశించి టీటీకే రెడ్డి మాట్లాడారు. తొలి ఏడాది అన్ని పరీక్షల్లో ఉత్తీర్ణులైతేనే రెండో ఏడాదిలోకి అనుమతిస్తారని స్పష్టం చేశారు. కనీస హాజరు లేకపోతే పరీక్షలకు నిరాకరిస్తారన్నారు. అందువల్ల తరగతులకు క్రమం తప్పకుండా హాజరు కావాలన్నారు. ఇంటర్మీడియట్ విద్యాభ్యాసానికి.. ఎంబీబీఎస్‌లో చదవాల్సిన తీరుకు మధ్య చాలా వ్యత్యాసం ఉంటుందన్నారు. వైద్యవిద్యలో బోధనాని పుణులు పాఠాలు చెబుతూ వెళ్తుంటారన్నారు. శ్రద్ధగా అనుసరించకపోతే ఆ రోజు పాఠం అర్థం కాదన్నారు. ఆ ప్రభావం తర్వాత పాఠాలపై ఉంటుందన్నారు. ప్రతి సబ్జెక్టూ పెద్ద గ్రంథమేనన్నారు. ఇందులో ముఖ్యమైనవే చెబుతారన్నారు. విద్యార్థులు మాత్రం అన్నీ చదవాలన్నారు. ఎందుకంటే పరీక్షలో ఏ పాఠం నుంచి ప్రశ్నలిస్తారో తెలియదన్నారు. కళాశాలలో ర్యాగింగ్‌పై పూర్తి నిషేధమన్నారు. ర్యాగింగ్‌పై అత్యవసరంగా సంప్రదించడానికి ఫోన్ నంబర్లను అందుబాటులో ఉంచామన్నారు. సమావేశంలో ఉప ప్రిన్సిపల్స్ ప్రభాకరరావు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యానగర్‌లో చోరీ

45 గ్రాముల బంగారు ఆభరణాల అపహరణ


ఇంట్లో బెడ్‌పై చిందరవందరగా వస్తువులు

పట్టాభిపురం, న్యూస్‌టుడే: విద్యానగర్‌లో చోరీ జరిగింది. దొంగలు 45 గ్రాముల బంగారు ఆభరణాలు అపహరించుకుపోయారు. పోలీసుల కథనం ప్రకారం.. విద్యానగర్ ఒకటో లైనులో నివాసం ఉంటున్న పావులూరి శ్రీరామ్ చౌదరి గత నెల 23న కుటుంబ సభ్యులతో సహా హైదరాబాద్ వెళ్లారు. ఇది గమనించిన దొంగలు కిటికీ ధ్వంసం చేసి లోపలకు ప్రవేశించారు. బీరువా లాకర్‌ను తెరచి.. అందులో ఉన్న 45 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ. 2 లక్షల నగదు, రెండు కేజీల వెండి ఆభరణాలను దొంగిలించుకుపోయారు. హైదరాబాద్ నుంచి తిరిగి వచ్చిన శ్రీరామ్ చౌదరి ఇంట్లో దొంగతనం జరిగిందని గ్రహించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బాలికపై వైద్యుడి అసభ్య ప్రవర్తన

పట్టాభిపురం: ఫిజియోథెరపీ డాక్టర్.. బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. పోలీసుల కథనం ప్రకారం.. కృష్ణనగర్‌లో ఉన్న ఫిజియోథెరపీ క్లినిక్‌లో కేవీపీ కాలనీకి చెందిన బాలిక ఫిజియోథెరపీ చేస్తుంది. వ్యాయామం గురించి వివరించే సమయంలో డాక్టర్ రాజేష్ తన పట్ల అసభ్యంగా ప్రవర్తించాడని సదరు బాలిక పట్టాభిపురం పోలీసులకు ఫిర్యాదు చేయగా.. విచారణ చేస్తున్నారు.

విచారణకు కమిటీ నియామకం

గుంటూరు వైద్యం, న్యూస్‌టుడే: సర్వజనాసుపత్రి అత్యవసర విభాగంలో పని చేస్తున్న స్టాఫ్ నర్సు ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణకు కమిటీని నియమిస్తూ సూపరింటెండెంట్ కిరణ్‌కుమార్ సోమవారం ఆదేశాలిచ్చారు. తాను ఆదివారం విధుల్లో ఉండగా టెక్నీషియన్ శివారెడ్డి తనను దుర్భాషలాడాడని రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. దీంతో డిప్యూటీ సూపరింటెండెంట్ ఉమాజ్యోతి అధ్యక్షతన ఐదుగురు సభ్యులతో ఓ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకోనున్నారు.

ప్రయాణానికి గోవుల ఆటంకం



నగరంలోని పలు ప్రధాన కూడళ్లలో గోవులు రహదారులపై సంచరిస్తూ వాహనదారులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. కొన్ని చోట్ల ప్రధాన రహదారుల్లో ఆవులు గుంపులుగా తిరుగుతుండగా.. మరికొన్నిచోట్ల రహదారులపై అడ్డంగా పడుకుని ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగజేస్తున్నాయి. నగరంపాలెంలోని ప్రజ్ఞ పాఠశాల ప్రధాన వీధిలో గోవుల గుంపు రహదారికి అడ్డుగా నిల్చొని వాహనదారులను ఎటూ కదలకుండా చేస్తున్నాయి. కొన్ని సందర్భాల్లో గోవులు అడ్డుగా రావడంతో ప్రమాదాల బారిన పడుతున్నామని వాహనదారులు వాపోతున్నారు. నగరపాలక సంస్థ అధికారులు రహదారులపై తిరిగే గోవులను గుర్తించి గోశాలలకు తరలించాలని వాహనచోదకులు విజ్ఞప్తి చేస్తున్నారు. -న్యూస్‌టుడే, నగరంపాలెం

బదిలీల్లో చక్రం తిప్పుతున్న ఉద్యోగులు

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: ప్రభుత్వాలు మారుతుంటాయి.. జిల్లా అధికారులు వస్తుంటారు.. పోతుంటారు. . వారు మాత్రం అక్కడే కొనసాగుతుంటారు.. ఏ ప్రభుత్వమైనా.. ఏ అధికారి వచ్చినా.. వారి చిరునామా మాత్రం జిల్లా పంచాయతీ కార్యాలయమే.. బదిలీ అంటారా పేరుకే ఇలా బయటకు వెళ్తారు.. అలా డిప్యుటేషన్‌పై వచ్చేస్తారు. ఏళ్లుగా జిల్లా పంచాయతీ కార్యాలయంలోనే తిష్ఠ వేసి క్షేత్ర స్థాయిలో పావులు కదుపుతున్నారు ఆ ఇద్దరు ఉద్యోగులు. ఇటీవల జరిగిన బదిలీల్లో వారు చక్రం తిప్పుతూ నచ్చిన వారికి పోస్టింగ్‌లు ఇప్పించుకున్నారు. అందుకు బాగానే గిట్టుబాటు అయ్యిందని ఉద్యోగుల్లో చర్చ నడుస్తోంది.

★ పల్నాడు జిల్లాలో ఓ పంచాయతీ కార్యదర్శి త్వరలో ఉద్యోగ విరమణ చేయనున్నారు. ఆయన బదిలీ కోసం దరఖాస్తు చేసుకోలేదు. మరో వ్యక్తి ఆ స్థానంలోకి వెళ్లాలని దరఖాస్తు చేసుకోవడంతో అతనికి స్థానచలనం చేస్తూ ఉత్తర్వులు ఇప్పించారు. ఉమ్మడి గుంటూరు జిల్లాకు సంబంధించిన పంచాయతీ ఉద్యోగుల సర్వీసు వ్యవహారాలు ఇక్కడి నుంచే నిర్వహిస్తుండటంతో వీరు చెప్పినట్లు వినక తప్పడం లేదనేది ఉద్యోగ వర్గాల మాట. తాజాగా జరిగిన బదిలీల్లో వీరు చేసిన పనులకు ఎమ్మెల్యేలు సైతం జిల్లా పంచాయతీ అధికారిని సంప్రదించాల్సిన పరిస్థితి ఏర్పడిందంటే.. వారి వ్యవహారాలు ఎంత వరకు శ్రుతి మించాయో అర్థమవుతుంది. జిల్లా పంచాయతీ కార్యాలయంలో ఆ ఇద్దరు ఉద్యోగులు ఏళ్లుగా ఇక్కడే విధులు నిర్వహిస్తున్నారు. పంచాయతీ కార్యదర్శుల పదోన్నతుల వ్యవహారాలతో పాటు కీలక పంచాయతీల్లో ఇద్దరు ఉద్యోగులు జిల్లా కేంద్రం నుంచి చక్రం తిప్పుతూ వారనుకున్న పనులు చక్కబెట్టుకుంటున్నారు.